


# విజయభాను




విశాఖపట్నం, ఆదివారం 28-03-2021 | VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM | సంపుటి : 43 సంచిక : 169 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## చట్టసభల్లో నిర్మాణాత్మక, ప్రయోజనాత్మక చర్చలు జరగాలి

### భారత ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు



హైదరాబాద్ : చట్టసభలు నిర్మాణాత్మక, ప్రయోజనాత్మక చర్చలకు వేదికలు కావాలే తప్ప, అంతరాయాలకు కాదని ఉపరాష్ట్రపతి ఎం వెంకయ్య నాయుడు తెలిపారు. ప్రముఖ విద్యావేత్త, పత్రికా సంపాదకులు, మాజీ పార్లమెంట్ సభ్యులు, ఉస్మానియా విశ్వవిద్యాలయ మాజీ ఉపకులపతి నూకల నరోత్తమ్ రెడ్డి శతజయంతి ఉత్సవాలను హైదరాబాద్‌లోని సెంటర్ ఫర్ ఎకనామిక్ అండ్ సోషల్ స్టడీస్ సమావేశ మందిరంలో ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా శతజయంతి కమిటీ సభ్యులను అభినందించిన ఆయన, ఇలాంటి మహనీయుల జీవితం గురించి, సమాజానికి వారు చూపిన బాట గురించి ముందు తరాలకు తెలుసుకోవాలని, అందుకోసం ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని చెప్పారు. చిన్నతనం నుంచే మంచి ప్రతిభ కనపరచిని నరోత్తమ్‌రెడ్డి సమాజసేవ మీద దృష్టి సారించి, రాజకీయాల్లోకి వచ్చారన్నారు. నిజాం వ్యతిరేక పోరాటం మొదలుకుని ప్రజలను చైతన్య పరిచే అనేక ఉద్యమాల్లో వారు కీలక పాత్ర పోషించారని చెప్పారు. సురవరం ప్రతాపరెడ్డి ప్రారంభించిన గోలకొండ పత్రికకు సంపాదకులుగా ఆ పత్రికకు ప్రజాభిమాన్ని సంపాదించిపెట్టడంలో కీలక పాత్ర పోషించారన్న వెంకయ్యనాయుడు.. సురవరం నెలకొల్పిన విలువలు, ప్రామాణికత ఏ మాత్రం తగ్గకుండా పత్రికను ముందుకు తీసుకుపోయారని తెలిపారు. రెండు పర్యాయాలు రాజ్యసభ సభ్యులుగా సేవలందించిన నరోత్తమ్‌రెడ్డి అనేక కీలక చర్చల్లో ప్రజా గళాన్ని వినిపించారని ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు చెప్పారు. ఆయన స్ఫూర్తిని ఈ తరం రాజకీయ నాయకులు ఆదర్శంగా తీసుకోవాలని ఆకాంక్షించారు.

విద్యారంగం పట్ల నూకల నరోత్తమ్‌రెడ్డి అమిత శ్రద్ధను కనబరిచారని, ఉస్మానియా విశ్వవిద్యాలయానికి రెండు దశాబ్దాలు సిండికేట్ సభ్యుడిగా, మూడేండ్ల పాటు ఉపకులపతిగా సేవలు అందించి విశ్వవిద్యాలయ తరువాయి 2లో..

## ఎ.యు. ఇంజనీరింగ్ హాస్టల్ విద్యార్థులకు కోవిడ్ పరీక్షలు

- కోవిడ్-19 పాజిటివ్ ఉన్న విద్యార్థులను హాస్టల్స్ లోని ఐసోలేట్ బ్లాక్ లో ఉంచాలి
- హాస్టల్స్ నుండి ఏ ఒక్క విద్యార్థి బయటకు వెళ్లవద్దు
- విద్యార్థుల తల్లితండ్రులు భయాందోళనలకు గురికావద్దు

**జిల్లా కలెక్టర్ వినయ్ చంద్ అధికారులకు ఆదేశం**



విశాఖపట్నం : కోవిడ్-19 పాజిటివ్ ఉన్న విద్యార్థులను హాస్టల్స్ లోనే ఐసోలేట్ చేయాలని జిల్లా కలెక్టర్ వి. వినయ్ చంద్ ఆంధ్రా యూనివర్సిటీ ప్రిన్సిపల్, వార్డెన్లను ఆదేశించారు. ఆంధ్రా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల వసతీ భవనాలలో కోవిడ్-19 పాజిటివ్ కేసులు వచ్చిన దృష్ట్యా ఆయన జిల్లా జాయింట్ కలెక్టర్-2 పి. అరుణ్ బాబు, వైద్యాధికారులతోను, సంబంధిత ప్రిన్సిపల్, వార్డెన్లుతోను ఎ.యు. ఇంజనీరింగ్ కళాశాల పరిపాలనా భవనంలో శనివారం సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురుషులు, మహిళలు ఉంటున్న వసతి భవనంలలో ఉన్న విద్యార్థినీ, విద్యార్థులు కలిపి 1250 మంది ఉన్నారని అందరికి కోవిడ్-19 పరీక్షలు చేయడమైనదని, పరీక్ష ఫలితాలు రావలసి ఉందని చెప్పారు. పాజిటివ్ ఉన్నదని రిపోర్టు వచ్చిన తక్షణమే వారిని వసతి భవనంలోని ఐసోలేషన్ బ్లాక్ కు తరలించి ఐసోలేషన్ లో ఉంచాలన్నారు.

ఐసోలేషన్ కిట్స్ సంబందిత వారికి పంపాలని, వైద్యులు, అక్కడే ఉండి పరిశీలించాలని తెలిపారు. నెగిటివ్ వచ్చిన విద్యార్థులను వసతి భవనంలోని రూంలలోనే ఉంచాలని చెప్పారు.

వసతి భవనం నుండి వెలుపలికి ఎవరినీ బయటకు పంపవద్దని సహాయ పోలీసు కమీషనర్ హర్షితను, వార్డెన్లను ఆదేశించారు. ఎవరికైతే కోవిడ్-19 పాజిటివ్ వస్తే తక్షణమే వారు ఎవరెవరిని కలిసారో ప్రాథమిక కాంటక్టులను గుర్తించి, అక్కడ నుండి వారిని క్వారంటైన్ లో ఉంచాలన్నారు. ఒక 5 రోజులు పోయిన తరువాత వారిని పరీక్షించాలని పేర్కొన్నారు.

క్యాంపస్ అంతా పిచికారి చేయాలని జివియంసి సి.యం.ఓ. తరువాయి 2లో..

## గిరిజనులకు రక్షణగా ఎస్టీ కమిషన్

### చంద్రబాబు గిరిజనులను ఏనాడూ పట్టించుకోలేదు

### డిప్యూటీ సీఎం పుష్పశ్రీవాణి



విజయవాడ: చంద్రబాబు గిరిజనులను ఏనాడూ పట్టించుకోలేదని డిప్యూటీ సీఎం, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పుష్పశ్రీవాణి మండిపడ్డారు. ఎస్టీ కమిషన్ తొలి ఛైర్మన్ కుంభా రవిబాబు పదవీ బాధ్యతల స్వీకార మహోత్సవ తరువాయి 2లో..

## ఏయూ కరోనా కలకలం పై ఆరోగ్యశాఖ మంత్రి ఆళ్ల నాని ఆరా

**వైద్య ఆరోగ్య శాఖ అధికారులను అప్రమత్తం చేసిన మంత్రి ఆళ్ల నాని...**



అమరావతి: విశాఖపట్నం ఆంధ్ర యూనివర్సిటీ లో కరోనా కలకలంపై ఆరా తీసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఆళ్ల నాని. వైద్య ఆరోగ్య శాఖ అధికారులను అప్రమత్తం చేసిన మంత్రి ఆళ్ల నాని. యూనివర్సిటీలో ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థులకు 65మందికి కరోనా నిర్ధారణ... విశాఖపట్నం జిల్లా డీయం & హెచ్ ఓ డాక్టర్ సూర్యనారాయణతో ఫోన్ తరువాయి 2లో..

## ఏపీలో పూర్తి స్థాయి తరగతులు : మంత్రి సురేశ్

### ఏపీ విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేశ్



అమరావతి: రాష్ట్రంలో కొవిడ్ స్థితిగతులపై విద్యాశాఖ అధికారులతో ఏపీ విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేశ్ శనివారం వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "మన రాష్ట్రంలో పూర్తి స్థాయిలో తరగతులు నిర్వహిస్తున్నాం. ప్రణాళికతో చర్యలు తీసుకోవడంతో అకడమిక్ క్యాలెండర్ గాడిలో పెట్టాం. కొవిడ్ కేసులు వచ్చిన విద్యాసంస్థలు వెంటనే మూసేయాలి. పెద్ద ఎత్తున సంక్షోభం వస్తే కొంత నష్టం తప్పక ఉంటుంది. దేశంలోనే అత్యధిక కరోనా టెస్టులు మన రాష్ట్రంలోనే చేశాం. కొవిడ్ మళ్లీ పుంజుకుంటోంది. రెండు నెలలు జాగ్రత్త అవసరం. రాజమహేంద్రవరంలోని ప్రైవేటు కళాశాలలో 168 మందికి కరోనా సోకింది. కరోనా సోకినవారిని ప్రాథమికంగా గుర్తించి జాగ్రత్తలు తీసుకోవాలి. పాఠశాలలు, కళాశాలల యాజమాన్యాలు నిర్లక్ష్యంగా ఉంటే చర్యలు తప్పవు. విద్యార్థులకు కరోనా పరీక్షలు ఇంకా పెంచుతాం. ఆదివారాలు కూడా ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహిస్తాం" అని విద్యాశాఖ మంత్రి వెల్లడించారు.

**వెయ్యికి చేరువలో కేసులు**

ఏపీలో ఒక్క రోజు తరువాయి 2లో..

## రహదారి ప్రమాదాల నివారణకు అన్ని శాఖలు సహకరించాలి

- జిల్లా రహదారి భద్రత కమిటీ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు



విశాఖపట్నం : జిల్లాలో రహదారి ప్రమాదాలు తగ్గించడానికి అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పని చేయాలని జాయింట్ కలెక్టర్ ఆర్ .గోవిందరావు తెలిపారు. శనివారం నాడు కలెక్టరేట్ సమావేశమందిరంలో జిల్లా రహదారి భద్రతా కమిటి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన తరువాయి 2లో..

## ప్రతి ఒక్కరూ కోవిడ్ వ్యాక్సిన్ వేయించుకోవాలి

### హోంమంత్రి మేకతోటి సుచరిత

గుంటూరు: ప్రతి ఒక్కరూ కోవిడ్ వ్యాక్సిన్ వేయించుకోవాలని హోంమంత్రి మేకతోటి సుచరిత అన్నారు. శనివారం ఆమె మీడియాతో మాట్లాడుతూ, గ్రామ సచివాలయాల్లో సైతం వ్యాక్సిన్ సెంటర్లు ఏర్పాటు చేశామన్నారు. అందరూ మాస్కులు ధరించి, భౌతికదూరం పాటించాలని సూచించారు.

కోవిడ్‌తో సహజీవనం చేయాల్సి వస్తుందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చెప్పినప్పుడు అపహాస్యం చేశారని.. ఇప్పుడు అదే జరుగుతుందన్నారు. మాస్క్ లు ధరించడం, చేతులు శుభ్రం చేసుకోవడం, సామాజిక దూరం పాటించడం లాంటి నియమాలు తప్పనిసరిగా పాటించాలన్నారు. అపోహలను ప్రక్కన పెట్టి ప్రతి ఒక్కరూ వ్యాక్సిన్ వేయించుకోవాలని మంత్రి సుచరిత అన్నారు.




## కరోనా నిబంధనలు కచ్చితంగా పాటించాలి

- ప్రతి ఒక్కరు స్వీయ రక్షణలో ఉండాలి - బహిరంగ ప్రదేశాల్లో మాస్కులు ధరించాలి
- పలు కూడళ్లలో అవగాహన సదస్సులు,మాస్క్ లు ధరించని వారికి అపరాధ రుసుము
- నగర పోలీస్ బాస్ మనీష్ కుమార్ సిన్హా, రూరల్ ఎస్పీ బొడ్డేపల్లి కృష్ణారావు





విశాఖ సిటీ: నగరంలో రోజురోజుకూ విస్తరిస్తున్న కరోనా వ్యాప్తి నేపథ్యంలో నగర పోలీస్ కమిషనర్ మనీష్ కుమార్ సిన్హా ఆదేశాల మేరకు శనివారం నగరంలోని వివిధ కూడళ్ళలో స్పెషల్ డ్రైవ్ చేపట్టి మాస్కులు ధరించని వారికి జరిమానా విధించడం జరిగినది. ముందుగా వాహనదారులకు, పాదచారులకు కరోనా పై అవగాహన కల్పిస్తూ వారికి తగు సూచనలు చేశారు. నగర పోలీస్ కమిషనర్ మనీష్ కుమార్ సిన్హా మాట్లాడుతూ కొరోనా వ్యాధి పట్ల ప్రజలంతా స్వీయ రక్షణ లో ఉండాలని, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా మాస్క్ ధరించాలని , శానిటైజర్ ఉపయోగించాలని, సోషల్ డిస్టెన్స్ పాటించాలని, కరోనా వ్యాప్తి చెందుతున్న తరుణంలో ప్రజలకు అవగాహన కల్పించాలనే ఉద్దేశముతో ఈ స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. ప్రజలకు మాస్కులు తప్పనిసరిగా ధరించమని తెలియజేస్తూ నగర కమీషనర్ మాస్కులు పంపిణీ చేయడం జరిగినది.

ఈ కార్యక్రమంలో నగర డి.సి.పి(ఎల్&ఓ) ఐశ్వర్యా రస్తోగి, ఎస్.పి(విశాఖ రూరల్) బొడ్డేపల్లి కృష్ణా రావు, ఎస్.పి(గ్రేహౌండ్స్) రాహుల్ దేవ్ శర్మ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# 1 నుండి ఒంటిపూట బడులు

## - రాష్ట్ర విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్




శ్రీకాకుళం : రాష్ట్రంలో ఏప్రిల్ 1 నుండి ఒంటిపూట బడులను నిర్వహించాలని, అనంతరం మధ్యాహ్న భోజనం పెట్టి విద్యార్థులను ఇంటికి పంపాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ విద్యా శాఖ అధికారులను ఆదేశించారు. ప్రతీ రోజూ ఉదయం 07.40గం.ల నుండి మధ్యాహ్నం 12.30గం.ల వరకు తరగతులు నిర్వహించాలని, ఉపాధ్యాయులకు బయోమెట్రిక్ తప్పనిసరి అని, ఉపాధ్యాయులు విధుల నిర్వహణపై సంయుక్త కలెక్టర్ తనిఖీలు చేయాలని మంత్రి తెలిపారు. కోవిడ్ దృష్ట్యా తప్పనిసరిగా మాస్కులు ధరించాలని, సామాజిక దూరం పాటించాలని సానిటైజేషన్ చేసుకుంటూ, సబ్బుతో పరిశుభ్రం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కోవిడ్ పై విస్తృత ప్రచారం, తీసుకోవలసిన జాగ్రత్తలు, ఒంటిపూట బడుల నిర్వహణ తదితర అంశాలపై మంత్రి విద్యాశాఖ కమీషనర్ చినవీరభద్రయ్య, సమగ్ర శిక్ష రాష్ట్ర పథక సంచాలకులు వెట్రి సెల్వీలతో కలిసి శనివారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గతేడాది కోవిడ్ వలన ఆన్ లైన్ తరగతులు జరిగాయని, ఈ ఏడాది నిరంతరాయంగా తరగతులను నిర్వహించిన రాష్ట్రంగా దేశంలోనే ఆంధ్రప్రదేశ్ ప్రథమస్థానంలో నిలిచిందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు విద్యార్థుల ఆరోగ్య భద్రతను కాపుడుతూ ఎక్కడ రాజీపడకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం జరిగిందని చెప్పారు. అయినప్పటికీ కొన్ని చోట్ల కోవిడ్ కేసులు వస్తున్న దృష్ట్యా ఉపాధ్యాయులు మరింత పటిష్ఠ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆరోగ్య విద్యా ప్రసార కార్యక్రమాలను గ్రామస్థాయిలో, పట్టణాల్లో విస్తృతంగా నిర్వహించాలని అన్నారు. ఇప్పటికే కోవిడ్ పై ప్రజల్లో అవగాహన పెరిగిందని, సెకెండ్ వేవ్ వస్తున్న తరుణంలో దానిపై మరింత అవగాహన కల్పించాలని, ముఖ్యంగా విద్యార్థుల తల్లితండ్రులకు కోవిడ్ పట్ల అప్రమత్తం చేయాలని చెప్పారు. రాష్ట్రంలో కొద్దిగా కేసులు పెరుగుతున్నందన ప్రతీ ఒక్కరికీ కోవిడ్ పరీక్షలు నిర్వహించాలని, దేశంలోనే అత్యధిక కోవిడ్ పరీక్షలు నిర్వహించిన రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ ముందందని మంత్రి స్పష్టం చేసారు. కోవిడ్ పై అన్ని పాఠశాలలు, కె.జి.బి.విలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో అవగాహన పెంపొందించాలని, అన్ని చోట్ల ప్రతీ ఒక్కరూ కనీస నియమాలు తప్పనిసరిగా పాటించాలని వివరించారు. ప్రతీ పాఠశాలలో థర్మామీటర్లతో పాటు కోవిడ్ అవగాహన బ్యానర్లు, పోస్టర్లను సిద్ధం చేసుకోవాలని, ఇందుకు యం.ఆర్.సి నిధులను ఉపయోగించుకోవచ్చని మంత్రి తెలిపారు. ఎక్కడైనా కేసులు వచ్చినట్లయితే తక్షణమే తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రానున్న రెండు మాసాల్లో కోవిడ్ విస్తరించకుండా ఉండేందుకు అవసరమైన అన్ని చర్యలు, జాగ్రత్తలు ఇప్పటినుండే ప్రారంభించాలని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సంయుక్త కలెక్టర్ డా. కె.శ్రీనివాసులు మాట్లాడుతూ కోవిడ్ పరీక్షల నిర్వహణలో జిల్లా ముందంజలో ఉందన్నారు. ఇప్పటివరకు 36,810 మంది విద్యార్థులకు కోవిడ్ పరీక్షలు నిర్వహించామని చెప్పారు. గతేడాదిలో ఉత్పన్నమైన అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ముందస్తు చర్యలు ఇప్పటికే జిల్లాలో చేపట్టడం జరిగిందని వివరించారు. ప్రస్తుతం జిల్లాలో 8 మంది ఉపాధ్యాయులకు, 45 విద్యార్థులకు కోవిడ్ ఉన్నట్లుగా తేలిందని, వారికి అవసరమైన చర్యలు, జాగ్రత్తలు తీసుకోవడం జరిగిందని జె.సి తెలిపారు. కోవిడ్ విస్తరించకుండా ఉండేందుకు ఇప్పటికే పటిష్టమైన చర్యలు తీసుకున్నామన్న ఆయన విద్యార్థులకు మాస్కులు, సామాజిక దూరం, శానిటైజేషన్ వంటి అంశాలపై అవగాహన కల్పించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ వీడియో సమావేశంలో ప్రాంతీయ తనిఖీ అధికారి యస్.రుక్మాంగధరరావు, అదనపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బగాది జగన్నాథం, డా. మనోజ్, జిల్లా విద్యాశాఖాధికారి కుసుమ చంద్రకళ, సమగ్ర శిక్ష పథక అధికారి పైడి వెంకటరమణ, ఉప విద్యాశాఖాధికారులు జి.పగడాలమ్మ, విజయకుమారి, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## కోవిడ్ వ్యాక్సిన్ వేయించుకున్న ట్రాఫిక్ ఎస్ ఐ రామకృష్ణ



పరవాడ : కోవిడ్ వ్యాక్సిన్ రెండోసారీ శుక్రవారము ప్రాదమిక అరోగ్య కేంద్రములో పరవాడ ట్రాపిక్ ఎస్ ఐ రామకృష్ణ వేయించు కున్నారు. అనంతరము అయన మాట్లడుతూ కరోనమహమ్మారి విలయతాండవము చేస్తున్నవేళ.. ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఈ కోవిడ్ వ్యాక్సిన్ ను వేయించుకోవాలనీ కోరారు.

## అనాథ శవాన్ని మూడు కిలోమీటర్లు మోసుకొని ఎలమంచిలి మార్చురీకి తరలింపు

### - రాంబిల్లి ఎస్సై అరుణ్ కిరణ్



రాంబిల్లి : రాంబిల్లి మండలంలోని సీతపాలెం సముద్ర తీరానికి కొట్టుకు వచ్చినటువంటి గుర్తు తెలియని ఒక మృతదేహాన్ని రాంబిల్లి రెవిన్యూ సిబ్బంది జడ్ చింతువ వీఆర్వో చంద్రశేఖర్ గుర్తించి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో, రాంబిల్లి పోలీసులు దినిపై కేసు నమోదు చేసి, చుట్టుపక్కల గ్రామాలకు రాంబిల్లి మండలం పోలీసువారు సమాచారం అందించడం జరిగింది. ఎవరూ గుర్తించకపోవడంతో అనాథ శవంగా గుర్తించి, మారుమూల ప్రాంతం మరియు సుమారు మూడు రోజులు అయినందువలన మృతదేహం కుళ్ళి పోయి దుర్వాసన రావడం వలన సహాయం చేయడానికి ఎవరూ ముందుకు రాకపోవడంతో పోలీసు వారు సదరు మృతదేహాన్ని మూడు కిలో మీటర్ల సముద్రతీరం వెంబడి మోసుకొని వచ్చి ఎలమంచిలి మార్చురీలో ఉంచడం జరిగింది. ఇందులో రాంబిల్లి ఎస్సై వి.అరుణ్ కిరణ్ మరియు అతని సిబ్బంది అయిన ఏ ఎస్ ఐ దొర, హెడ్ కానిస్టేబుల్ మసేను, కానిస్టేబుల్ నర్సింగరావు మరియు హెూంగార్డ్ కొండబాబు పాల్గొన్నారు.

## సత్యదేవుని నిత్యాన్నదాన పథకానికి రూ.1,00,116/- విరాళాలు

అన్నవరం...... తూర్పుగోదావరి జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి సన్నిధిలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నిత్య అన్నదాన పథకానికి విశాఖపట్నం కు చెందిన అన్నెం.వెంకటరమణ రూ.1,00,116/- విరాళమును దేవస్థానం కార్యనిర్వహణాధికారి వి.త్రినాధరావు కు అందజేసి ప్రతి సంవత్సరం దీనిపై వచ్చే వడ్డీతో ఆగష్టు 26వ తేదీన వెంకట దీప్తి రాణి పేరున అన్నదానం జరిపించవలసిందిగా కోరారు.ఈ సందర్భంగా దాతలను ఈవో త్రినాధరావు అభినందించారు.

## మార్చి 31 నుండి ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు



శ్రీకాకుళం : ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు మార్చి 31 నుండి ఏప్రిల్ 24వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ డాక్టర్ కె శ్రీనివాసులు తెలిపారు. ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షల నిర్వహణపై శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 81 కేంద్రాల్లో ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రాక్టికల్ పరీక్షలు జంబ్లింగ్ విధానంలో నాలుగు విడతల్లో జరుగుతాయని పేర్కొన్నారు. ప్రాక్టికల్ పరీక్షలు ఉదయం 9 నుంచి 12 గంటల వరకు మధ్యాహ్నం 2 నుండి 5 గంటల వరకు జరుగుతాయని చెప్పారు. ఈ పరీక్షలు నిర్వహణలో కోవిడ్ నియమ నిబంధనలు పక్కాగా చేపట్టాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. ఎక్కడ ఎటువంటి లోపాలు లేకుండా చేయాలని ఆయన అన్నారు. ప్రస్తుతం కోవిడ్ వ్యాప్తిలో ఉన్నందున చర్యలు కట్టుదిట్టం చేయాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థులు సకాలంలో చేరుటకు ఆర్టీసీ బస్సులను నడపాలని అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. ప్రాక్టికల్ నిర్వహించే సమయంలో ఉదయం 8 నుంచి 12 గంటల వరకు, మధ్యాహ్నం ఒంటి గంట నుంచి 5 గంటల వరకు విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని ఈపీడీసీఎల్ అధికారులను ఆయన ఆదేశించారు. విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఆర్ఐఓ ఎస్.రుక్మాంగధ రావు మాట్లాడుతూ ప్రాక్టికల్ పరీక్షలకు 14,819 మంది ఎంపీసీ విద్యార్థులు, 6,685 మంది బైపీసీ విద్యార్థులు హాజరవుతున్నారని చెప్పారు. పరీక్ష పత్రాలు ఆన్లైన్లో ఏరోజుకారోజు వస్తాయని ఆయన చెప్పారు. ప్రాక్టికల్ పరీక్షలు శ్రీకాకుళం, పలాస, ఎచ్చెర్ల, కింతలి, టెక్కలి, నౌపడ, పలాస, కాశిబుగ్గ, పూండి, రణస్థలం, లావేరు, కొయ్యం, రాజాం, పొందూరు, జి.సిగడాం, కోటబొమ్మాలి, నరసన్నపేట, పోలాకి, ఆమదాలవలస, సీతంపేట, పాలకొండ, హిరమండలం, భామిని, కొత్తూరు, మెలియాపుట్టి, పాతపట్నం, సోంపేట, వీరఘట్టం, కంచిలి, బారువ, ఇచ్చాపురం, సంతకవిటి, వంగర, హరిపురం, మందస, సరుబుజ్జిలి, తొగారాం, సారవకోట కేంద్రాల్లో జరుగుతాయని ఆయన పేర్కొన్నారు.

ఈ సమావేశంలో అదనపు డిఎంహెచ్ఓ డా.బి.జగన్నాథ రావు, జిల్లా వృత్తి విద్యాశాఖాధికారి కే ప్రకాష్ రావు, ఉప విద్యాశాఖ అధికారి గార పగడాలమ్మ, కమిటి సభ్యులు ఆర్. సత్యనారాయణ, బి ప్రసాదరావు, కే. తవిటి నాయుడు బీ.శ్యామసుందర్, ఇపిడిసిఎల్ ఏడిఇ చక్రవర్తి, ఎస్ఐ పి. పారి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ ఒక్కరూ పరిశుభ్రత పాటించాలి



ములగాడ: గణపతి నగర్ గ్రామం లో సచివాలయం మహిళా పోలీస్ అనంత లక్ష్మి ఆధ్వర్యంలో అంగన్వాడీలో పోషణ్ పాక్వదా కార్యక్రమం పిల్లలు తో ఏర్పాటు చేయడం జరిగింది. శనివారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వార్డ్ వైస్సార్సీపీ అధ్యక్షులు పుర్రె సురేష్ యాదవ్ పాల్గొని పిల్లలు కరోనా సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలిపారు. ఈ కార్యక్రమం లో అంగన్వాడీ టీచర్ ,వైస్సార్సీపీ నాయకులు,మడక అప్పారావు, రాజు, అర్జున్, , జగ్గయ్యమ్మ శ్రీను,అప్పలరాజు , శేఖర్, వాసు, ఆశా వర్కర్స్ ఝాన్సీ ,వాలంటీర్ లు మరియు అధిక సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## చట్టసభల్లో నిర్మాణాత్మక, ప్రయోజనాత్మక చర్చలు జరగాలి

ప్రమాణాలు పెంచేందుకు కృషి చేశారని తెలిపారు.

56 ఏళ్ళ క్రితం రాజ్యసభలో నరోత్తమ్‌రెడ్డి ప్రసంగాలను వింటే.. దేశంలో విద్యాప్రమాణాలను పెంచేందుకు ఆయన పడిన తపన మనకు అవగతమౌతుందన్నారు. ఆనాటి నాయకులు పాటించిన ప్రమాణాలు, వారు అనుసరించిన విలువలు, నీతి-నిజాయితీకి కట్టుబడి సామాజిక అభ్యున్నతే ధ్యేయంగా వారు చేసిన కృషి చిరస్మరణీయమైనదన్న ఆయన, ఇలాంటి నాయకుల జీవితాలను యువత అధ్యయనం చేయాలని, వారు జీవితాంతం పాటించిన విలువలు, దేశభక్తిని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా నూకల నరోత్తమ్‌రెడ్డి గారి శతజయంతి సంచికను ఉపరాష్ట్రపతి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర హెూంమంత్రి మహమ్మూద్ అలీ, తెలంగాణ సారస్వత పరిషత్ అధ్యక్షుడు ఆచార్య శివారెడ్డి, శతజయంతి కమిటీ కన్వీనర్ నూకల రాజేంద్రరెడ్డి సహా నూకల నరోత్తమ్‌రెడ్డి కుటుంబ సభ్యులు, అభిమానులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రహదారి ప్రమాదాల నివారణకు అన్ని శాఖలు సహకరించాలి

మాట్లాడుతూ ప్రతిరోజు జిల్లాలో అనేక ప్రదేశాలలో రహదారి ప్రమాదాలు జరిగి ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని, ప్రజలలో అవగాహన కల్పించడం ద్వారా ప్రమాదాల నివారణకు సంబందిత శాఖలు కృషి చేయాలని అన్నారు. ప్రత్యేకించి ద్విచక్రవాహన దారులు తప్పని సరిగా హెల్మెట్ వాడాలని, లేన్ క్రమశిక్షణ పాటించాలని అన్నారు. ద్విచక్రవాహన దారులు తమ లేన్ లో వెళ్లకుండా అడ్డదిడ్డంగా ప్రయాణించినప్పుడు ప్రమాదాలకు గురవుతున్నారని అన్నారు. సబర్బన్ ఏరియా నుంచి నగరంలోకి వచ్చే ద్విచక్రవాహనదారులు జాగ్రత్తగా ప్రయాణించాలని కోరారు. జి.వి.ఎం .సి , జాతీయ రహదారుల అథారిటీ పరిధిలో గల రోడ్ల విస్తరణ, సర్వీసు రోడ్ల నిర్మాణం , ఆక్రమణల తొలగింపు మరియు ఇతర మరమ్మత్తు పనులను పోలీసు, జి.వి.ఎం .సి, ఎన్ హెచ్ ఎ ఐ, సంబందిత శాఖల అధికారులు జాయింట్ ఇన్ స్పెక్షన్ నిర్వహించడం ద్వారా ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. ఆయన కమిటి గత సమావేశపు నిర్ణయాల అమలుపై అంశాల వారీగా కూలంకుషంగా సమీక్షించారు. జిల్లా రహణా శాఖాధికారి జి.రాజరత్నం మాట్లాడుతూ ప్రయాణికులకు మెరుగైన సౌకర్యం కల్పిస్తూ , సురక్షితంగా ప్రయాణించే విధంగా ఎప్పటి కప్పుడు సమస్యలను సమన్వయంతో పరిష్కరిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు, జి.వి.ఎం .సి, ఎన్ హెచ్ ఎ ఐ , ఆర్ అండ్ బి, ఎ పి ఎస్ ఆర్ టి సి, వి. ఎం ఆర్ డి ఎ , డి ఎం అండ్ హెచ్ ఓ , ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఏయూ కరోనా కలకలం పై ఆరోగ్యశాఖ మంత్రి ఆళ్ల నాని ఆరా

లో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్న మంత్రి ఆళ్ల నాని. ఆంధ్ర యూనివర్సిటీ ఇంజనీరింగ్ క్యాంపస్ లో 1500వందల మందికి కరోనా పరీక్షలు చేయగా 65మందికి కరోనా నిర్ధారణ అయ్యింది. మహిళల హాస్టల్ లో 500మందికి శనివారం కరోనా పరీక్షలు చేస్తే 200మందికి నెగెటివ్ వచ్చింది. మిగిలిన 300మంది ఇంజనీరింగ్ మహిళ విద్యార్థునుల కరోనా రిపోర్ట్ రావాలసిన అవసరం ఉంది.ప్రతి రోజు 7వేల 5వందలు వరకు కరోనా పరీక్షలు నిర్వహిస్తున్నాం. విశాఖపట్నం జిల్లాలో 6కోవిడ్ హాస్పిటల్స్ ఏర్పాటు చేసాం. విశాఖపట్నంలో కేజీహ్చ్ హాస్పిటల్, అనకాపల్లి,విమ్స్ నర్సీపట్నం, పాడేరు, అరకు హాస్పిటల్స్ కరోనా బాధితుల కోసం 1000బెడ్స్ సిద్ధం చేసాం.కరోనా సోకిన బాధితులు ప్రస్తుతం కేజీహ్చ్ హాస్పిటల్ లో 15మందికి మెరుగైన వైద్యం అందిస్తున్నాం.రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో వైద్య ఆరోగ్య శాఖ అధికారులను అప్రమత్తం చేసాం.ప్రతి రోజు ఉదయం అన్ని జిల్లాల %ణవీూ, ణజూ%, గవర్నమెంట్ హాస్పిటల్స్ సూపరింటెండెంట్స్ తో కరోనా నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలపై టెలి కాన్ఫరెన్స్ లో సమీక్షిస్తున్న మంత్రి ఆళ్ల నాని.మార్కెట్లు, వారంతపు సంతలు, ప్రజా రవాణా లో కరోనా వైరస్ వ్యాప్తికి అవకాశం ఉన్న ప్రదేశాల్లో కరోనా నిబంధనలు తప్పనిసరిగా అమలు చేస్తున్నాం. ప్రభుత్వ కార్యాలయలు, ప్రవేశ ప్రాంతంలో తప్పనిసరిగా ధర్మల్ స్కానింగ్, శానిటైజర్ వినియోగించాలి.65సంవత్సరాలు దాటిన వారు, ధీర్ఘ కాలిక వ్యాధులు ఉన్న వారు, గర్భవతులు,10సంవత్సరాలలోపు పిల్లలు జాగ్రత్తలు తీసుకోవాలి.కరోనా పాజిటివ్ తెలిన వ్యక్తిని 14రోజులు ముందు కలిసిన వారిని క్వారంటైన్ లో ఉంచాలి.కరోనా పాజిటివ్ నిర్ధారణ అయినతర్వాత హెూమ్ ఐసోలేషనులో ఉంచుతున్నాం.పని ప్రదేశాలు, బహిరంగ ప్రాంతాలు,ప్రయాణం సమయంలో తప్పకుండా మాస్క్ ధరించడానికి చర్యలు చేపట్టామని తెలిపారు.

## ఏపీలో పూర్తి స్థాయి తరగతులు : మంత్రి సురేశ్

నమోదయ్యే కరోనా కేసుల సంఖ్య వెయ్యికి చేరువ అవుతున్నాయి. అయిదు రోజులుగా పాజిటివ్ కేసులు వేగంగా పెరుగుతున్నాయి. నిన్న 984 మంది కొవిడ్-19 బారినపడ్డారు. గడిచిన 4 నెలల్లో రోజువారీ కేసులను పరిశీలిస్తే ఇవే అత్యధికం కావడం గమనార్హం. గతేడాది నవంబరు 24న 1,085 కేసులు నమోదుకాగా.. ఆ తర్వాత అత్యధిక కేసులు ఇవే. ఇప్పటి వరకు రాష్ట్రంలో 8,93,968మంది వైరస్ బారినపడ్డారు. చిత్తూరు, విశాఖపట్నం జిల్లాల్లో ఒకరి చొప్పున మృతి చెందారు. 306మంది కోలుకున్నారు. గుంటూరులో అత్యధికంగా 176, విశాఖపట్నం 170, చిత్తూరు 163, కృష్ణా 1,10 కేసులు నమోదయ్యాయి.

## ఎ.యు. ఇంజనీరింగ్ హాస్టల్ విద్యార్థులకు కోవిడ్ పరీక్షలు

శాస్త్రిని ఆదేశించారు. ఆహారం

తయారు చేసి అల్యూమినియం ప్యాకెట్లలో సరఫరా చేయాలన్నారు. ఆహారం సరఫరా విషయంలో వార్డెన్లు శ్రద్ధ వహించాలని తెలిపారు. నీరు, శానిటేషన్, తదితర వాటిని వార్డెన్లు చూసుకోవాలని చెప్పారు. వసతి భవనంలో భౌతిక దూరం పాటించి, చేతులు శుభ్రం చేసుకోవాలని విద్యార్థులకు చెప్పాలని వార్డెన్లకు ఆదేశించారు. విద్యార్థులు(పిల్లలు) విష యంలో తల్లి తండ్రులు ఎలాంటి ఆందోళనలు చెందాల్సిన అవసరం లేదని ఆయన

వివరించారు. వైద్య సిబ్బంది తప్ప ఎవరినీ లోపలికి పంపరాదని స్పష్టం చేశారు.

ఇంజనీరింగ్ టీచింగ్ అండ్ నాన్ టీచింగ్ సిబ్బంది అందరూ కోవిడ్-19 పరీక్షలు చేసుకోవాలన్నారు. వసతి భవనంలలో పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాటు చేయాలని ఎ.ఎం.సి. ప్రిన్సిపల్ పి.వి. సుధాకర్ తెలిపారు. రాత్రి సమయంలో కూడా వసతి భవనాల నుండి బయటకు పంపవద్దని ఎసిపిని ఆదేశించారు. ఇంజనీరింగ్ చదువుతున్న అంతర్జాతీయ విద్యార్థులకు, ఫార్మశీ చదువుతున్న విద్యార్థులు, ఎంవిపి లో ఉంటున్న విద్యార్థులకు పరీక్షలు చేయాలన్నారు. డే స్కాలర్స్ కి ఫోన్లు చేసి హెూం క్వారంటైన్ లో ఉండాలని సమాచారం అందించాలని చెప్పారు.

ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ పి. అరుణ్ బాబు, ఎఎంసి కళాశాల ప్రిన్సిపల్

డా. పివి సుధాకర్, ఆర్డిఓ పెంచల కిషోర్, డిఎంహెచ్ఓ సూర్యనారాయణ, కెజిహెచ్ పర్యవేక్షకులు డా. మైథిలి, విమ్స్ సంచాలకలు డా. కడలి సత్య వరప్రసాద్, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ కె. శ్రీనివాసరావు, వార్డెన్లు, తూర్పు ఎసిపి హర్షిత, డిసిహెచ్ లక్ష్మణరావు, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనులకు రక్షణగా ఎస్టీ కమిషన్

కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ, గిరిజనుల కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని.. ఆయనను ప్రతి గిరిజనుడు చిరస్థాయిగా గుర్తుపెట్టుకుంటారన్నారు. గిరిజనులకు రక్షణగా ప్రత్యేక ఎస్టీ కమిషన్ ఉంటుందన్నారు. గిరిజనులకు 3 లక్షల ఎకరాలకు పట్టాలు ఇచ్చిన ఘనత సీఎం జగన్‌దన్నారు. గిరిజనుల సాధికారత సాధించడానికే ఎస్టీ కమిషన్ ఏర్పాటు చేశారని పుష్ప శ్రీవాణి అన్నారు.

## ఏప్రిల్ 10న జాతీయ లోక్ అదాలత్



చోడవరం: - చోడవరం కోర్టుల సముదాయంలో ఏప్రిల్ 10న జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు మండల న్యాయసేవాధికార సంస్థ చైర్మన్, చోడవరం కోర్టు సీనియర్ సివిల్ జడ్జి పి. ఆర్. రాజీవ్ పేర్కొన్నారు. ఈ మేరకు చోడవరం కోర్టు సముదాయంలో పోలీస్, బ్యాంకు, బిఎస్ఎన్ఎల్ తదితర విభాగాల అధికారులతో శనివారం ప్రత్యేక సమావేశం నిర్వహించి, సివిల్, క్రిమినల్, బ్యాంకు లో పెండింగ్లో ఉన్న కేసులు లోక్ అదాలత్ ద్వారా వరిష్కరించుకోవచ్చు అన్నారు. దీనిని కక్షిదారులు సద్వినియోగం చేసుకునేలా అధికారులు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి డి రమణి, అదనపు జూనియర్ సివిల్ జడ్జి పీ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# రష్యా ఇంజినీర్ గుండెపోటుతో మృతి



ములగాడ : ఇండియన్ నేవీ లో విధులు నిర్వహిస్తున్న రష్యా ఇంజినీర్ గుండె పోటు తో మృతిచెందారు. మల్కాపురం పోలీస్టేషన్ పరిధి ఇండియన్ నేవీ లో జరిగిన ఈ సంఘటన పై పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి.... రష్యా దేశానికి చెందిన గ్రాచవ్ దిమిత్రి (43) ఈ ఏడాది ఫిబ్రవరి 27న విశాఖ వచ్చారు. ఇండియన్ నేవీకి చెందిన సబ్‌మెరైన్ నౌకలో సాంకేతిక లోపం ఏర్పడడంతో వాటిని సరిచేసేందుకు ఆయనను ఇక్కడికి పిలిపించారు. దిమిత్రి యారాడ డాల్ఫిన్ హిల్స్ ప్రాంతంలోని క్వార్టర్‌లో ఉంటున్నారు.

ఈ నేపథ్యంలో శుక్రవారం ఉదయం నౌకలో పనులు చేస్తుండగా మ.1.15 గంటల ప్రాంతంలో అకస్మాత్తుగా గుండె నొప్పి రావడంతో అక్కడికక్కడే కుప్పకూలారు. అక్కడి సిబ్బంది వెంటనే ఆయనను ఐఎన్ఎస్ కల్యాణి ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మ.2.45 గంటలకు మృతిచెందారు.

నేవల్ అధికారుల ఫిర్యాదు మేరకు మల్కాపురం సీఐ కూన దుర్గాప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# వాల్వో బస్ ఢీ కొని యువతి మృతి



విశాఖపట్నం : ఎన్ .ఏడీ కూడలి జాతీయ రహదారి వద్ద శనివారం జరిగిన రోడ్ ప్రమాదంలో యువతి మృతి చెందింది .

ప్రమాదాని కి సంబందించి ఎయిర్ పోర్టు జోన్ పోలీసు లు తెలిపిన వివరాలు ఇలాఉన్నాయి .

గాజువాక భవానీ నగర్ ప్రాంతానికి చెందిన సమ్మిడి గీతా కుమారి ( 21 ) ఇటివలే డిగ్రీ పూర్తి చేసి బి.ఈ .డి ప్రవేశ పరిక్షలకు సంబందించి ఎం .వి.పి కోలని వద్ద నిన్న ఒక కళాశాలతో "తంబు " వేసేందుకు తండ్రి వెంకటరావు తో కలిసి ద్విచక్ర వాహనంపై గాజువాక జాతీయ రహదారి మీదుగా కాకని నగర్ వైపుగా వస్తున్న క్రమంలో అదే సమయంలో వేనుక నుండి వస్తున్న ప్రయివేటు ట్రావెల్స్ బస్సు ద్విచక్ర వాహనాన్ని ఎడమ వైపు ఢీ కొనడంతో ద్విచక్ర వెంక కూర్చున్న గీతా కుమారి ఒక్క సారిగా కుడి వైపుకు పడిపోయింది . దింతో బస్సు చక్రాలు ఆమే నడుము బాగం వైపు దూసుకు పొయింది .

విశయం తెలుసుకున్న కంచరపాలెం పోలీసు లు ఘటన స్థలానికి చేరుకుని కొన ఊపిరితో ఉన్న యువతిని ఆస్పత్రికి తరలిస్తున్న క్రమంలో యువతి మృతి చెందింది . తండ్రి స్వల్ప గాయాలతో బయట పడ్డారు . ఘటనకు సంబందించి కేసు నమోదు చేసుకున్న ఎయిర్ పోర్టు జోన్ ఎస్ .ఐ మహేశ్వరావు ప్రమాదానికి కారణమైన బస్సు డ్రైవరును అదుపులోకి తీసుకుని కేసు దర్యాప్తు చేపట్టారు ..

# ఏపిసెట్ రెండో దశ కౌన్సెలింగ్ వాయిదా

## - మెంబర్ సెక్రటరీ ఆచార్య కె.శ్రీనివాస రావు



ఆంధ్రవిశ్వవిద్యాలయం : రాష్ట్ర స్థాయి అర్హత పరీక్ష ఏపిసెట్ 2020 రెండో దశ కౌన్సెలింగ్‌ను వాయిదా వేస్తున్నట్లు మెంబర్ సెక్రటరీ ఆచార్య కె.శ్రీనివాస రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 30 నుంచి ఏప్రియల్ 1వ తేదీ వరకు ఆంధ్రవిశ్వ విద్యాలయంలో నిర్వహించాల్సిన రెండో దశ సర్టిఫికేట్లు పరిశీలన, కౌన్సెలింగ్‌లను వాయిదా వేసామన్నారు. మరళా ఎప్పుడు నిర్వహించేది త్వరలో వెల్లడిస్తామన్నారు. విద్యార్థులు దీనికి గమనించాలని ఆయన సూచించారు.

# ఉచిత కుట్టు మిషన్ కేంద్రాన్ని ప్రారంభించిన అజయ్ రాజ్




సబ్బవరం:ఉచిత కుట్టు మిషన్ కేంద్రాన్ని పెందుర్తి MLA సోదరుడు అజయ్ రాజ్ శనివారం మండల కేంద్రంలో మదర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రారంభించారు మదర్ చారిటబుల్ గత 7 సంవత్సరాలుగా అనేక సేవా కార్యక్రమాలు చేసింది నిరు పేదలకు ఆహార, విద్యా, వస్త్రాలను పంపిణీ చేసి చారిటబుల్ అధ్యక్షుడు అందరి మన్ననలు పొంది నాలుగు జాతీయ అవార్డులు సంపాదించారు అంతే కాకుండా స్త్రీల ఉపాధి కొరకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేసారు ఈ కేంద్రాన్ని ప్రారంభించడానికి

ముఖ్య అతిథులుగా పెందుర్తి MLA సోదరుడు పెందుర్తి వైసీపీ ఇన్ చార్జీ అయిన అన్నం రెడ్డి అజయ్ రాజ్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గృహిణులు జీవనోపాధికి కుట్టు మిషన్ నేర్చుకొని ఎంతో సంపాదించవచ్చన్నారు తమ భర్తల కు తోడుగా ఉంటుందన్నారు 7 సంవత్సరాలుగా నిరుపేదలకు మదర్ చారిటబుల్ సంస్థ చేస్తున్న సేవలను మెచ్చుకొన్నారు సంస్థ అధ్యక్షుడు సత్య గంగరాజును అభినందించారు సంస్థ అధ్యక్షుడు వి.సత్యగంగరాజు వృద్ధాశ్రమము కొరకు స్థలాన్ని ఏర్పాటు చేయవలసినది కోరగా తమవంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు ఈ కార్యక్రమంలో సెల్ అధ్యక్షుడు కొటాన రాము,

వనం అచ్చి నాయుడు,తుంపాలఅప్పారావు,

సబ్బవరపు రామకాసు,బైలపూడి దేముడు బాబు, సబ్బవరపు శ్రీను (వీరప్ప),సబ్బవరపు నాగభూషణం,వైసీపీ నాయకురాలు బంతి కోల పద్మ,దెడ్డెం పద్మావతి,ట్రస్టు సభ్యులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఏఐసిఎంఏ ఉపాధ్యక్షునిగా ఆచార్య డి.వి.ఆర్ మూర్తి

ఆంధ్రవిశ్వవిద్యాలయం : జర్నలిజం విభాగాధిపతి ఆచార్య డి.వి.ఆర్ మూర్తి ఆల్ ఇండియా కమ్యూనికేషన్ అండ్ మీడియా అసోసియేషన్(ఏఐసిఎంఏ) ఉపాధ్యక్షునిగా ఎన్నికయ్యారు. ఆయన ఈ పదవిలో మూడు సంవత్సరాల కాలం కొనసాగుతారు. ఇటీవల న్యూడిల్లీలో జరిగిన కార్యక్రమంలో ఆచార్య మూర్తిని ఉపాధ్యక్షునిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆచార్య మూర్తిని విభాగ ఆచార్యులు డాక్టర్ చల్లా రామక్రిష్ణ అభినందించారు.

# నైపుణ్యాలను కార్యరూపంలో చూపండి

## రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్




ఆంధ్రవిశ్వవిద్యాలయం : ఉద్యోగులు నిరంతరం తమ నైపుణ్యాలను మెరుగుపరచుకోవాల్సిన అవసరం ఉందని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ అన్నారు. శనివారం ఉదయం ఏయూ మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో ఏయూ లైబ్రరీ విభాగం ఉద్యోగులకు నిర్వహించిన వారం రోజుల శిక్షణ తరగతుల ముగింపు సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగులను ఉద్దేశించి ప్రసంగిస్తూ శిక్షణలో భాగంగా నేర్యుకున్న నైపుణ్యాలను కార్యరూపంలో చూపుతూ మెరుగైన సేవలు అందించాలన్నారు. ఇటువంటి శిక్షణ కార్యక్రమాల వలన ఆత్మస్థైర్యం అలవడుతుందన్నారు. డిజిటల్ యుగంలో సైతం గ్రంధాలయాలు విశ్వవిద్యాలయాలకు అయువుపట్టులుగా నిలుస్తున్నాయన్నారు. నేర్చుకున్న అంశాలను ఆచరణలో చూపాలని సూచించారు. హెచ్ఆర్‌డిసి కేంద్రం సంచాలకులు ఆచార్య పి.విశ్వనాథం మాట్లాడుతూ తమ కేంద్రం అత్యుత్తమ ప్రమాణాలతో శిక్షణ అందిస్తుందన్నారు. గ్రంధాలయాధికారి ఆచార్య కె.విశ్వేస్వర రావు, ఆచార్య ఎన్.ఏ.డి పాల్ తదితరులు ప్రసంగించారు. అనంతరం శిక్షణ పూర్తిచేసుకున్న ఉద్యోగులకు యోగ్యగా పత్రాలను ప్రధానం చేశారు.

# 46 వ వార్డు సచివాలయంలను సందర్శించిన కటుమురి సతీష్



తాటిచెట్ల పాలెం : విశాఖ ఉత్తర నియోజకవర్గం 46 వ వార్డు కార్పొరేటర్ కటుమురి సతీష్ వార్డులో అన్ని సచివాలయం సందర్శించారు. అనంతరం సచివాలయం సిబ్బంది మరియు వాలంటీర్లకు తో మాట్లాడి వార్డులో ప్రజలకు అందుబాటులో వుంటు జగనన్న చేసే సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి చేరే విధంగా అందరూ మంచి పేరు తెచ్చే విధంగా ఐక్యతగా వర్క్ చేయాలని ఆదేశించారు.

నేను కూడ ప్రజలకు ఎప్పుడు అందుబాటులో వుంటు ప్రజలకు సేవ చేయ్యలనే దృఢ సంకల్పంతో వుంటను అని తేలియజేసారు. ఈ కార్యక్రమంలో అ యా అన్ని సచివాలయం సిబ్బంది మరియు వాలెంటర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో గెలుపు, ఓటమిలు సహజం

- 54 వ వార్డు ప్రజలకు ధన్యవాదములు
- వైకాపా నిరంకుశ పాలనకు రోజులు దగ్గర పడ్డాయి.
- పదవులు ముఖ్యం కాదు.. ప్రజా సేవే ముఖ్యం
- 54వ వార్డు టిడిపి అధ్యక్షుడు కార్తీక్ కుట్టా




కంచరపాలెం : జివియంసి ఎన్నికల లో 54 వ వార్డు, అధ్యక్షులు కార్తిక్ కుట్టా మరియు 54 వ వార్డు టీడీపీ కార్పొరేటర్ అభ్యర్థి పీలా నాగలక్ష్మి, వార్డు ప్రజానీకానికి మరియు ముఖ్య నాయికలతో జీవిఎంసి ఎన్నికలలో వార్డు ప్రజలు ఓటు బ్యాంకు తో తమ పై చూపిన అభిమానానికి టీడీపీ ఆశయ సాధనకు వార్డు ప్రజానీకం తమ వంతు కృషి తో 3000 పైగా ఓట్లను వేసి, మాకు సహకరించినందుకు వార్డు ప్రజలకు ,పెద్దలకు ,వార్డు టీడీపీ నాయకులకు ఇతర కార్యవర్గానికి వార్డు టీడీపీ అధ్యక్షునిగా కుట్టా కార్తిక్ మరియు కార్పోరేట్ అభ్యర్థిని పీలా నాగలక్ష్మి పేరు పేరు న కృతజ్ఞతలు తెలిపారు,చాలా తక్కువ వ్యవధిలో ఎన్నికలలో పోటికి దిగామని, టీడీపీ అధినాయకత్వం తమ సేవలను గుర్తించి ఇచ్చిన అవకాశాన్ని,తక్కువ సమయంలో బాగానే ఓట్ల రూపంలో ప్రజల అభిమానాన్ని పొందామని,ఎన్నికల్లో గెలుపు ఓటమిలు సహజం అని అయిన అధికార పార్టీ వైసీపీ కి గట్టి పోటీ ఇవ్వగలిగామని,ఓటు బ్యాంకు కొల్లగొట్టి టీడీపీ అనుకూలంగా మలచడంలో విజయం సాధించామని,ఈ సందర్భంగా వార్డు ప్రజానికానికి కృతజ్ఞతలు తెలిపారు, తమకు సహకరించి సలహాలు, సూచనలు, అందించిన అందరికి ధన్యవాదాలు తెలిపారు,తాము ఎప్పటికి ప్రజాసేవకు అంకితమని, వార్డు లో ఏ సమస్య వచ్చినా తమను సంప్రదించవచ్చని,పదవులు ముఖ్యం కాదని,ప్రజల మధ్య ఉండి వారి సమస్యలు, పరిష్కరించే దిశగా ప్రభుత్వం పై ఒత్తిడి తెస్తామని,టీడీపీ 54 వార్డు అధ్యక్షునిగా తనను ఆదరించినందుకు టీడీపీ కార్యవర్గానికి నాయకులకు, ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను అని కార్తిక్ తెలిపారు.వైసీపీ నిరంకుశ పాలనను ఎండ గట్టి తగిన బుద్ది చెప్పే రోజు దగ్గరలో ఉందని అన్నారు.ఎన్నికలలో మన ప్రియతమ నాయకులు ఉత్తర నియోజకవర్గ శాసనసభ్యులు గంటా శ్రీనివాస్ రావు . ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త విజయ్ , వార్డు ముఖ్య నాయకులు , తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, మహిళలు అందించిన స్ఫూర్తి,ఉత్సాహం మరచిపోలేనివి అని కార్తీక్ కుట్టా తెలియజేశారు.

# అందరి సహకారంతో నూ మున్సిపాలిటీ అభివృద్ధి చేస్తాను

## పట్టణ మహిళా అధ్యక్షురాలు గణెమ్మ ఆధ్వర్యంలో చైర్ పర్సన్ కి సన్మానం



నర్సీపట్నం : అందరి సహకారంతో నర్సీపట్నం మున్సిపాలిటీ అభివృద్ధి చేస్తానని మున్సిపల్ చైర్ పర్సన్ ఆదిలక్ష్మి తెలిపారు శనివారం పట్టణ మహిళా అధ్యక్షురాలు గణెమ్మ ఆధ్వర్యం లో ఘనంగా సన్మానం జరిగింది. ఈ కార్యక్రమానికి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కర్రి కనకమహాలక్ష్మి, కౌన్సిలర్లు బేతిరెడ్డి రత్నం, కర్రి వినీల చైతన్య,బోడపాటి సుబ్బ లక్ష్మి తదితరులు హాజరయ్యారు మహిళా నాయకురాలు దేవత అరుణ,గంటా లలిత, లోక వరపు శారద, కొణతాల వరలక్ష్మి, అన్నపూర్ణ,క్షమ,రోజా తదితరులు పాల్గొన్నారు ఆమెకు సంప్రదాయ బద్ధంగా చీర, సారే పెట్టి.... పూలాభిషేకం చేశారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాకు ఇంతటి భాగ్యాన్ని కల్పించిన అన్న జీఎన్ఆర్ కి పాదాభివందనం చెల్లిస్తున్నానన్నారు.

ఘనంగా సన్మానం చేసిన పట్టణ మహిళా అధ్యక్షురాలు గణెమ్మ కు ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యే సూచనమేరకు, జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఆధ్వర్యంలో అందరి సూచనలు సలహాలను స్వీకరించి మునిసిపాలిటీని సమగ్ర అభివృద్ధి లో నడిపిస్తామని ఇందుమూలంగా తెలియజేస్తున్నామని విలేకరులకు తెలిపారు.



# విజయభాను సంపాదకీయం

## దేశ రక్షణలో యువత పాత్ర కీలకం

మన దేశం ఏ సమస్యల్లో చిక్కుకున్నా సామరస్యంతో, శాంతియుతంగా పరిష్కరించుకున్నదే కానీ ఏ దేశంపైనా దాడి చేయలేదని, చైనా వలె ఆకస్మిక దురాక్రమణలకు పాల్పడలేదని పీవీ అన్నారు. దేశ రక్షణలో యువత పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. చైనాతో యుద్ధం సమయంలో దేశ యువతనుద్దేశించి పీవీ నరసింహారావు రాసిన ప్రత్యేకం వ్యాసం ఇది.

గత పదిహేనేండ్లలో మన విదేశాంగ ఆంతరంగిక విధానాల్లో బింబప్రతిబింబ భావమెంత వరకు కనిపించింది? ప్రపంచ దేశాలన్నింటికీ శాంతిపాఠాలు చెప్పి మనం చిల్లర మల్లర ఆంతరంగిక వ్యవహారాల్లో అశాంతి మార్గాలను అవలంబించకూడదు. విశ్వమానవ సమైక్యతను, సమానత్వాన్ని ఉద్బోధించిన మనం అడుగడుగునా కుల, మత, వర్గ, వ్యక్తి ద్వేషాలకు అవకాశమివ్వకూడదు.

మన దేశం శాంతి కాముకదేశం. మన జాతి ఎన్నడూ ఒకరితో కయ్యానికి కాలు దువ్వలేదు. మరొక దేశంపైన దాడి చేయలేదు. ఒకరి భూభాగం పైన కన్ను వేయలేదు. విశ్వ మానవ సౌభ్రాతృత్వానికీ, శాంతియుత సహజీవనానికీ మనమే బాటలు వేశాం. ఎంత విషమ సమస్యనైనా సరే, సామరస్యం ద్వారా పరిష్కరించవచ్చునని విశ్వసించాం. ఆ విశ్వాసాన్ని పురస్కరించుకొని అనేక సమస్యల పరిష్కారంలో సముచిత పాత్ర నిర్వహిస్తూ వచ్చాం. ఇదే మన సిద్ధాంతం. ఇదే మన సంప్రదాయం.

కానీ కాలం తారుమారైంది. శాంతికాముకత్వమంటే బలహీనత అనీ, సామరస్య ప్రవృత్తి అంటే చేతగానితనమనీ, సహజీవన విధానమంటే నిష్క్రియత్వమనీ- మన పొరుగుదేశమైన చైనా పాలకులు అపార్థం చేసుకున్నారు. అవసరమున్నా లేకున్నా యుద్ధానికే అలవాటుపడ్డ వారైనందున శత్రుదేశమేదీ అనువుగా కనపడలేదని మిత్రదేశంపైనే బలమదాలను ప్రదర్శించబూనారు. ప్రపంచ చరిత్రలో ఇటీవల కనీవినీ ఎరుగని అమానుషత్వం, శఠత్వం, సామ్రా జ్య కాంక్ష వారివేనన్న శాశ్వత దుష్కీర్తిని సాధించుకున్నారు. అయితే చైనా సేనల ఆకస్మిక దురాక్రమణకు భారతదేశం మరింత కాకలు తీరిందే కానీ చలించలేదు, ఛిన్నాభిన్నం కాలేదు. దేశ చరిత్రలో ఎన్నడూలేని ఉత్సాహం, ఐక్యభావం, నవ చైతన్యం చైనా దండయాత్ర ఫలితంగా వెల్లివిరిశాయి. ఈ నవ చైతన్యాన్ని సంఘటితపరచడమే నేడు మన ప్రథమ కర్తవ్యం.

ఏ ఉద్యమమైనా యువజనుల ఉత్సాహంతోను, అనుభవజ్ఞుల సలహా సంప్రదింపులతోను ముందుకు సాగుతుంటుంది. కావున నేటి దురాక్రమణను ప్రతిఘటించే కార్యక్రమం కూడా ప్రజా ఉద్యమ స్వరూ పం దాల్చవలెనంటే యువకులే దానికి వెన్నెముకగా నిలువక తప్పదు. దేశ రక్షణ కార్యక్రమంలో యువకులు ఏం చేయాలో చెప్పాలంటే, ఇంతవరకు యువకులేం చేస్తూ వచ్చారో క్లుప్తంగా సమీక్షించడం అసంగతం కాదనుకుంటాను. స్వాతంత్ర్యాన్ని ఒకసారి సాధించామంటే చాలు, అది ఎల్లకాలం సుస్థిరంగా తనంత తానే ఉంటుందన్న భావం మన దేశంలో కనీసం పరోక్షంగానైనా ప్రబలిందని అంగీకరించాలి. స్వాతంత్ర్య సముపార్జనం సందర్భంలో అశేష త్యాగాలు చేసి అచంచల దీక్షను ప్రదర్శించిన దేశ సేవకులెందరో రంగం నుంచి రాలిపోవడమో, తప్పుకోవడమో జరిగింది. నేటి యువకుల్లో చాలామంది స్వతం త్ర వాతావరణంలోనే జన్మించినవారు, బుద్ధి తెలిసినవారు. స్వాతంత్ర్య ఫలితాలకై పరస్పరం పోటీలు పడుతున్న సందర్భంలోనే వారి చైతన్యం ప్రారంభమైంది. వారు మల్లెపూలలా కనిపించే బియ్యాన్ని మాత్రమే చూశారు. కానీ ఎన్నిసార్లు దున్నితే, ఎన్ని నెలలు కష్టపడితే, ఎన్ని వడగండ్లను సహిస్తే, ఎన్ని కొడవళ్ళతో కోస్తే, చివరికి ఎన్ని రోకండ్లతో దంచితే ఆ బియ్యం తయారయ్యాయో తెలుసుకుంటేనే కాని వాటి విలువ తెలియదు. కావున భారత స్వాతంత్ర్య సమర చరిత్రను సమగ్రంగా తెలుసుకొని కేవలం మేధాపరంగానే కాక భావనాత్మకంగా నాటి త్యాగపూరిత వాతావరణంలో తాదాత్మ్యం పొందడం నేటి యువకుల ప్రథమ కర్తవ్యమైయున్నది.

# సమిష్టి కృషితోనే నాటకరంగం మనుగడ

- ఘనంగా ప్రపంచ రంగస్థల దినోత్సవ వేడుకలు
- పలువురికి పురస్కారాలు ప్రధానం



సీతంపేట : నాటక రంగం మనుగడ సాధించేందుకు ప్రతి ఒక్కరు ఎవరు ప్లాయిలో వారు కృషి చేయాలని పలువురు ప్రముఖులు అభిప్రాయపడ్డారు. శనివారం ఇక్కడి పౌరగ్రంథాలయంలో కెవి మోమెరియల్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో ప్రపంచ రంగస్థల దినో సంస్థ, ఐదవ త్సవ వేడుకులు ఘనంగా నిర్వహించారు. సెంచురియన్ యూనివర్శటీ వీసీ ఆచార్య జిఎస్ఎన్ రాజు.ప్రముఖ రంగస్థల కళ్యాణమం కళాకారులు చలసాని కృష్ణప్రసాద్. ప్రసాద్ రెడ్డి, రైటర్స్ అకాడమీ చైర్మన్ వీవీ రమణమూర్తి. వైజాగ్ జర్నలిస్టుల ఫోరం 1 అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు,బొబ్బా ధవలేశ్వరరావు బాదంగీర్ సాయి. కె. సత్యనారాయణ మూర్తి తదితరులు పాల్గొని ప్రకటనలో తె మాట్లాడుతూ నాటక, కళా రంగంతోనే సమాజం కోరుకున్న రీతిలో ముందుకు సాగుతుందన్నారు.కళలను కాపాడుకో వాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. విశాఖలో నాటక రంగం కోసం ప్రత్యేక వేదికను ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. విశాఖలో కళాకారులకు కొదవ లేదన్నారు. అయితే ప్రభుత్వం వారిని ఆదుకోవడానికి అన్ని విధాలా సహాయం అందించాలన్నారు.కెవి మోమెరియల్ ఆర్ట్స్ నిర్వాహకులు శివప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడకల్లో తొలుత డిసి హెచ్ తిరుపతిరాజు స్మారక దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆయనకు కళ రంగంపై అంతులేని అభిమానమని వక్తలంతా కొనియాడారు. ఈ సందర్భంగా ప్రముఖ కళాకారులు రాబిన్ సన్, షరీఫ్, షకీల్లను ఘనంగా సత్కరించి అవార్డులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా అలరించయి.

# ఇల్లు కింద భాగం కురుకుపోయిన గోడ కూలిపోయింది

- త్వరితగతిన గోడ నిర్మాణం పూర్తి చేయాలి
- సంఘటన స్థలానికి చేరుకున్న 46 వార్డు కార్పొరేటర్ కట్టమూరు సతీష్



తాటిచెట్ల పాలెం : విశాఖ ఉత్తరనియోజకవర్గం పరిధి 46 వార్డు కస్తురినగర్ లో సచివాలయం అనుకోని వున్నా ఇల్లు ఇంటీ కీందభాగం కురుకపోయి గోడ కులిపోయింది వేంటనే స్థానిక నాయకలు చుసి స్థానిక వార్డు కార్పొరేటర్ కటుమురి సతీష్ తెలియజెసారు. వెను వేంటనే కటుమురి సతీష్ మరియు ఏఈ అర్చిన గారు సెక్రటరీ రమ్యశ్రీ ,వర్కు ఇన్స్పెక్టర్ సిబ్బంది మరియు స్థానిక నాయుకలు వెంటనే జరిగిన సంఘటన స్థలం పరిశిలించారు. తరువాత అధికారులను వార్డు కార్పొరేటర్ కటుమురి సతీష్ పరిశీలించి త్వరగా అధికారులను గోడ నిర్మాణాం పూర్తి చేయ్యలని అదేశించారు. ఈ కార్యక్రమంలో వార్డు ఏఈ అర్చిన ,సెక్రటరీ రమ్యశ్రీ ,వర్క్ ఇన్స్పెక్టర్ స్థానిక నాయుకులు కె.చిన్నా ,కెఈశ్వరరావు ,ఎన్ కృష్ణ ,స్థానిక ప్రజలు తదితరులు పాల్గోన్నారు.

## బాలసధనంకి గ్రైండర్ బహుకరణ

## కార్పెంటర్స్ డే సందర్భంగా ర్యాలీ,పలు కార్యక్రమాలు



నర్సీపట్నం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్పెంటర్ అసోసియేషన్ మార్చి 27 ని కార్పెంటర్ డే గా ప్రకటించాలని కార్పెంటర్స్ యూనియన్ అధ్యక్షుడు సప్పా వెంకటరమణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.పెదబొడ్డేపల్లి లోని ఆంజనేయస్వామి గుడి దగ్గర నుండి భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. నర్సీపట్నం ఏరియా ఆస్పత్రిలో వరకు ర్యాలీ నిర్వహించారు. మార్చి 27 వ తారీకున కార్ పెంటర్స్ డే గా ప్రభుత్వం ప్రకటించాలి డిమాండ్ చేస్తున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కార్పెంటర్ అసోసియేషన్ ఇప్పటికే 13 జిల్లాల్లోనూ తమ సంఘములను రిజిస్ట్రేషన్ చేయించి ఉన్నాయని చెప్పారు. సభ్యులందరికీ ప్రభుత్వం ప్రత్యేకమైన సంక్షేమ పథకాలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సప్పా వెంకటరమణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలమూరు బ్రహ్మాజీ, కోశాధికారి గానుగల సత్యనారాయణ, సెక్రటరీ కొమ్మొజు శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీ పూడి చంద్రశేఖర్, రాష్ట్ర నాయకులు గానుగుల బాబ్జి, ప్రధాన కార్యదర్శి వెంకటరావు, రాష్ట్ర కోశాధికారి దోమాడ లోవరాజు, విశ్వ బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు పెద్దపాటి గోవిందు పాల్గొన్నారు.వీరంతా ర్యాలీలో భాగంగానూ వీరంతా బాలసదనంలో గ్రైండర్ ని బహుకరించారు.పిల్లలకు స్వీట్లు పంపిణీ చేశారు.

# కవి సమయం

## శ్రీ శివ

ఎంత మధురమో శివనామము
మధురాతి మధురము శివనామము
ఘనకీర్తి గలట్టి శివనామము
సుఖ శాంతులొసగు శివనామము
మునులు జనులు జపించు శివనామము
భవసాగరం దాటించు శివనామము
భక్తజనుల హృది నిండిన శివనామము
నాగాభరణ నందివాహనా
త్రిలోచనాయ త్రికాలనాథ
అంబాసహిత అపురూప దేవ
కైలాసవాస శ్రీ పార్వతీశ
అందరికీ ఆదిదేవుడా అందుకో మా వందనాలు

...కవితా రచన
చిటమనేని గంగరాజు

# పంచాంగం

| మాసం : పూర్ణిమ రా.1.10 ఉత్తర రా.6.07<br>వ.రా. 2.04ల 3.34 | ఆదివారం<br>28-03-2021 |
|---|---|

**మేషం** : పెద్దల ఆరోగ్య సమస్యలను అశ్రద్ధ చేయరాదు. బ్యాంకు వ్యవహారాలు అనుకూలిస్తాయి. పెద్దల ఆరోగ్యం గురించి ఆందోళన చెందుతారు. విద్యార్థులకు ప్రింటింగ్ రంగాలవారికి సదావకాశాలు లభిస్తాయి. కాంట్రాక్టర్లకు నూతన టెండర్ల విషయంలో పునరాలోచన అవసరం. బంధువులను కలుసుకుంటారు. **వృషభం**: కోర్టు వాదోపవాదాల్లో ప్లీడర్లకు గుర్తింపు లభిస్తుంది. ఉద్యోగస్తులు, ఒత్తిళ్ళు, ఆకర్షణలకు దూరంగా ఉండటం అన్నివిధాలా క్షేమదాయకం. మీ శ్రీమతి సూటిపోటి మాటలు అసహనం కలిగిస్తాయి. దైవ సేవా కార్యాక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. అనుకోకుండా నిరుద్యోగుల యత్నాలు ఒక కొలిక్కి రాగలవు. **మిధునం** :బ్యాంకు వ్యవహారాల్లో అపరిచిత వ్యక్తుల పట్ల మెళకువ అవసరం. వీలైనంతవరకు మీ పనులు మీరే చూసుకోవటం ఉత్తమం. ఆదాయాన్ని కన్నా ఖర్చులు అధికంగా ఉంటుంది. పత్రికా సిబ్బందికి వార్తల ప్రచు రణలో పునారాలోచన మంచిది. విద్యార్థినులకు ఒత్తిడి ఆందోళనలు ఎదుర్కొం టారు. **కర్కాటకం**:వ్యాపారవేత్తలు ప్రస్తుత పరిస్థితిని కొనసాగ నివ్వడం మంచిది. ప్రముఖులను కలుసుకుంటారు. ఉపాధ్యాయులకు మంచి గుర్తింపు రాణింపు లభిస్తుంది. ప్రింటింగ్ రంగాలవారికి సదవకాశాలు లభిస్తాయి. మీ సంతానం మొండివైఖరి మీకెంతో చికాకు కలిగిస్తుంది. హామీలు చెక్కుల జారీల్లో ఏకాగ్రత వహించండి. **సింహం** :విద్యార్థులు తోటి విద్యార్థులతో విందులు, వేడుకలలో పాల్గొంటారు. అవసరానికి సరిపడ ధనం సమకూరుట వల్ల ఆర్థిక ఇబ్బంది అంటూ ఏదీ ఉండదు. మీ అవసరాలకు కావలసిన ధనం సమయానికి సర్దుబాటు అవు తుంది. ప్రైవేట్ ఫైనాన్సు సంస్థలో పొదుపు చేయటం మంచిది కాదని గమనిం చండి. **కన్య** : పెద్దల జోక్యంతో అనుకోకుండా ఒక సమస్య సానుకూలమవు తుంది. పంతాలకు పోకుండా బంధువులతో ఆదరంగా మెలగండి. బంధుమిత్రుల కలయికతో ఉత్సాహం చోటుచేసుకుంటుంది. దంపతుల మధ్య మనస్పర్థలు తలెత్తుతాయి. స్త్రీలకు షాపింగ్ విషయాలలో అపరిచిత వ్యక్తులపట్ల మెళకువ అవసరం. **తుల** : ఆత్మీయుల నుంచి అందిన ఆహ్వానం మిమ్ములను ఇరకాటానికి గురిచేస్తుంది. విలాసవస్తువులు అమర్చుకోవాలనే స్త్రీల కోరికలు నెరవేరుతాయి. చేతి వృత్తులు, చిరు వ్యాపారులకు అన్నివిధాలా కలిసివస్తుంది. ప్రయాణాలలో ఇబ్బందులు తలెత్తుతాయి. నిరుద్యోగలకు రాతపరీక్షలు, ఇంటర్వ్యూలు సత్ఫలితాలనిస్తాయి. **వృశ్చికం** : పాత మిత్రులను కలిసి వారికి శుభాకాంక్షలు అందజేస్తారు. నూతన పరిచయాలు ఉత్సాహాన్నిస్తాయి. ఉద్యోగస్తులకు పైఅధికారుల నుంచి మంచి గుర్తింపు, రాణింపు లభిస్తుంది. నూతన వస్త్రప్రాప్తి ప్రముఖుల కలయిక ప్రయోజనకరంగా ఉంటుంది. రుణ విముక్తులు కావడంతో మానసికంగా కుదుటపడతారు. **ధనుస్సు** :రాజకీయ నాయకులు పార్టీ సభ్యులతో కలిసి విందు, వినోదాలలో పాల్గొంటారు. సంఘంలో మీ స్థాయి పెరుగును. పెద్దల ఆరోగ్యం కుదుటపడుతుంది. వ్యాపారరీత్యా దూరప్రయాణాలు చేస్తారు. **మకరం** :ఆర్థికంగా ఎదగాలనే మీ ఆశయం నిదానంగా ఫలిస్తుంది. కుటుంబీకులతో కలిసి విందులు, వినోదాలు, సమావేశాలు ఉల్లాసంగా కలిగిస్తాయి. దైవ, పుణ్య, సేవా కార్యక్రమాల పట్ల ఆసక్తి కనబరుస్తారు. నూతన వస్తువులను కొనుగోలు చేస్తారు. విద్యార్థులు ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియజేస్తారు. ధనం చేతిలో నిలబ`టం కష్టమే. **కుంభం** : విద్యార్థులకు హడావుడి, తొందరపాటు తగదు. వస్త్ర, బంగారం, వెండి, లోహ వ్యాపారస్తులకు సంతృప్తి కానవస్తుంది. విందు, వేడుక లలో చురుకుగా పాల్గొని అందరిని ఆకర్షిస్తారు. కళ, క్రీడా, సాంకేతిక రంగాలవారికి ప్రోత్సాహకరం. నిరుద్యోగులకు ఇంటర్వ్యూలు, రాత పరీక్షలలో మెళకువ, ఏకాగ్రత అవసరం. **మీనం** : విందులలో పరిమితి పాటించండి. వాహనం ఇతరులకు ఇచ్చిఇబ్బందులను ఎదుర్కొంటారు.



# శుభ ఫలితాలనిచ్చే సుబ్రమణ్యస్వామి

## సంకీర్తన

ఒకే శరీరంలో ఆరుముఖాలు పన్నెండు చేతులు గల కార్తికేయునికి సహాయకులుగా పార్వతిదేవి నూపురం నుంచి తొమ్మిది మంది వీరులు జనించారు. వీరబాహు, వీరకేసరి, వీర మహేంద్ర, వీర మహేశ్వర, వీర పురంధర, వీర రాక్షస, వీర మార్తాండ, వీరాంతక, వీర ధీర అని వారిని పిల్వడం జరుగుతోంది. విష్ణు ఆదేశం మేరకు శివుడు ఆ బాలుని నుంచి ప్రణవోపదేశం పొందాడు. ఆ కారణంగా సుబ్రహ్మణ్యేశ్వరుడికి, శివగురు, స్వామానాథ, దేశిక అనే పేర్లు వచ్చాయి. కుమారస్వామి ఇంద్రుని కుమార్తె అయిన దేవయానిని, శివమూర్తి కుమార్తె వల్లీదేవిని వివాహమాడాడు. అలాగే ఆ స్వామి నెమలిన తన వాహనంగానూ, కోడి పుంజును తన ధ్వజంగానూ చేసుకున్నాడు. ఆ కారణంగా స్వామి శిఖివాహనుడు, కుక్కుట ధ్వజుడయ్యాడు. సుమ్రహ్మణ్యేశ్వరుడి ధ్వజమందు కోడి పుంజు ఉంటుంది. కో అనే ధ్వని ప్రణవమును సూచిస్తుంది. జ్ఞాన భానూదయము నకు ధ్వని సంకేతం. అలాగే స్వామి వాహనమైన నెమలి పురివిప్పి నర్తించునపుడు ఓంకార రూపంలో ఉంటుంది. ఆ కారణంగా స్వామిని ప్రణవ స్వరూపుడిగా చెబుతారు. సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని సేవించే సమయంలో ఉరగేశ్వ రాయనమః మహోరణాయనమః అని కీర్తించడం జరుగుతోంది. వల్లీదేవి స్వరూపంలో ఉన్నదని, స్వామి కూడా సర్ప రూపంలో ఉంటాడని పురాణాల ద్వారా అవగతమవుతోంది.తెలుగు రాష్ట్రాలలో సుబ్రహ్మణ్య షష్టి పర్వదినాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు. ముఖ్యంగా మహిళలు, పిల్లలు ఈ పర్వదినం రోజున స్వామికి ఘనంగా పూజలు నిర్వహిస్తారు. సుబ్రహ్మణ్య షష్టిరోజున వేకువజామునే నిద్రలేచి తలంటు స్నానం చేస్తారు. అనంతరం సుబ్రహ్మణ్యేశ్వరునికి సమర్పించడానికి చిలీ (నువ్వులు, బెల్లంతో కలగలిపినది) తయారుచేసి, కొబ్బరికాయలు, అరటిపళ్ళు, పాలు, కోడిగుడ్లతో బయలుదేరుతారు. సుబ్రహ్మణ్యే శ్వరుడు సర్పాకారుడు కావడంవల్ల సమీప ప్రాంతాలలో ఉన్న పుట్టలకు చేరుకుని పుట్టను శుద్ధిచేసి, పసుపు, కుంకుమ బొట్లు, అందమైన ముగ్గులతో అలంకరిస్తారు. అనంతరం, పాలు కోడి గుడ్లను పుట్టలలోవేసి, ప్రసాదాలను, కొబ్బరి కాయలను నివేదిస్తారు. స్వామిని భక్తితో పూజిస్తూ, భజన గీతాలు, భక్తి పాటలతో కీర్తిస్తారు. అనంతరం పుట్ట మన్నును తమ చెవులకు రాసుకుంటారు. అలా చేయడంవల్ల తమకు చెవికి సంబంధించిన వ్యాధులు దరిచేరవని నమ్ముతారు.అలాగే మహిళా భక్తులు, పుట్టలో పాలుపోసి, పుట్ట చుట్టూ భక్తి శ్రద్ధలతో ప్రదక్షిణలు చేస్తారు. సంతాన ప్రాప్తికోసం స్వామిని మనసావాచా ఆరాధిస్తారు. పిల్లలు, స్వామికి ప్రణామాలు అర్పించి మందుగుండు సామాను కాలుస్తారు. అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించే సుబ్రహ్మణ్య ఆరాధన శక్తిని, ఐశ్వర్య మహద్భా గ్యాలను కల్గిస్తుందని పురాణాలు చెబుతున్నాయి. ఆ సుబ్రహ్మణ్యే శ్వరుని అపార కృపా రసామృతం అందరిమీదా వెల్లివిరియాలని మనసావాచా అందరూ పూజిస్తారు.

**కుజదోష నివారణకు** : పార్వతీపరమేశ్వరుల మంగళ`రమె%న ప్రేమకు, అనుగ్రహానికి ఐక్యరూపం సుబ్రహ్మణ్య స్వామి. స్వామి అనే నాయధేయం కేవలం సుబ్రహ్మణ్యానికి సొంతం. దేవసేనాధిపతిగా, సకల దేవగణాల చేత పూజలందుకునే దె%వం కుమారస్వామి అని పురాణాలు చెబుతున్నాయి. అలాంటి షణ్ముఖుని అనుగ్రహం పొందగలిగితే స్కంద పంచమి, కుమార షష్టి రోజున స్వామని పూజించాలి. కుమారస్వామని పూజిస్తే గౌరీశంకరుల కటాక్షం మనకు లభించినట్టేనని పురాణాలు చెబుతున్నాయి. శివపార్వతుల తనయుడైన కుమారస్వామి గంగాదేవి గర్భంలో పెరిగాడు. ఆమె భరించ లేకపోవడంతో, ఆ శిశువు రెల్లుపొదల్లో జారిపడింది. ఆ శిశువును కృత్తికా దేవతలు ఆరుగురు స్తన్యమిచ్చి పెంచారు.

జారిపడినందున ఆ శిశువునకు స్కందుడని, రెల్లుగడ్డిలో ఆవిర్భవించడంతో శరవణుడని, కృత్తికా దేవతలు పెంచడంతో కార్తికేయుడని కుమారస్వామి అని పిలుస్తారు. ఇక సుబ్రహ్మణ్యునికి ఉన్న ఆరుముఖాలకు ప్రత్యేకతలు ఉన్నాయి. ఆరు ముఖాల స్వామిగా ఆనందదాయ కుడిగా స్వామి కరుణామయుడిగా భక్తులచే నీరాజనాలు అందు కుంటున్నాడు. అందుచేత ఆషాడ మాస శుక్లపక్ష పంచమి, షష్టి పుణ్యదినాల్లో భక్తులు స్వామిని విశేషంగా సేవిస్తారు.

# సత్యదేవుని నిత్యాన్నదాన పథకానికి రూ.1,01,116/- విరాళాలు



అన్నవరం : తూర్పుగోదావరి జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి సన్నిధిలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నిత్య అన్నదాన పథకానికి హైదరాబాదు కు చెందిన డి.వెంకటేశ్వర్లు రూ.1,01,116/- విరాళమును దేవస్థానం పిఆర్వో కొండలరావు కు అందజేసి ప్రతి సంవత్సరం దీనిపై వచ్చే వడ్డీతో పుష్య మాసములో శుక్ల పక్షము రోజున బ్రహ్మ శ్రీ స్వామి శివోహం పేరున అన్నదానం జరిపించవలసిందిగా కోరారు.

ఈ సందర్భంగా దాతలను పిఆర్వో కొండలరావు అభినందించారు.

# ఘనంగా శ్రీ సత్యదేవుని జన్మ నక్షత్ర పూజలు

## - శ్రీ స్వామివార్కి ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి వేణు



అన్నవరం : తూర్పు గోదావరి జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానంలో రత్నగిరి వాసుడైన శ్రీ సత్య దేవుడి జన్మ నక్షత్రం మఖ సందర్భంగా శుక్రవారం స్వామి, అమ్మవార్లకు జన్మ నక్షత్ర పూజలు నిర్వహించారు. ముందుగా

వేకువజామున రెండు గంటలకు స్వామి వారిని అర్చక స్వాములు సుప్రభాతసేవతో మేలుకొలిపి అభ్యంగ స్నానమాచరింపశారు. అనంతరం పంచామృతాలతో అభిషేకించి స్వామి వారికి నూతన పట్టు వస్త్రాలను ధరింపజేశారు. అనంతరం ప్రధాన ఆలయంలో మూల వరకు మహన్యాస పూర్వక అభిషేకాలు చేపట్టారు.ఈ సందర్భంగా శ్రీ స్వామివారి జన్మ నక్షత్ర అభిషేక కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన.వేణు గోపాలకృష్ణ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా స్వామి అమ్మవార్లను ప్రధాన ఆలయాన్ని వివిధ సుగంధభరిత పుష్పాలతో అలంకరించారు.

అనంతరం 9 గంటలకు యాగశాలలో వేద పండితులు,అర్చక స్వాముల ఆధ్వర్యంలో ఆయుష్య హెూమం మొదలు పెట్టి 11 గంటలకు పూర్ణాహుతి గావించారు.అనంతరం రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన.వేణు గోపాలకృష్ణ కు వేద పండితులు వేద ఆశీర్వాదము లు అందజేయగా ఈవో త్రినాధరావు శ్రీ స్వామివారి ప్రసాదమును, స్వామివారి చిత్ర పటమును అందజేశారు.

ఈ కార్యక్రమంలో పిఆర్వో కొండలరావు, సూపరింటెండెంట్ పెండ్యాల. భాస్కరరావు, టెంపుల్ ఇన్స్పెక్టర్ గోవిందు తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్ల నిర్మాణానికి భూమిపూజ



అచ్యుతాపురం : మండలంలో మోసయ్యపేట పంచాయితీలో సీసీ రోడ్ల నిర్మాణానికి సర్పంచ్ పంచదార్ల పైడిరాజు శనివారం భూమిపూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యలమంచిలి ఎమ్మెల్యే యు వి రమణమూర్తి రాజు ( కన్నబాబురాజు ) ఆదేశాలతో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టామన్నారు ఈ కార్యక్రమంలో శెట్టిబలిజ కార్పొరేషన్ డైరక్టర్ వడిశల శ్రీనివాసరావు , వైసిపి నాయకులు కొమ్మొజు ఈశ్వరరావు , పంచదార్ల అప్పడు , రాము ,పెద్దలు పుర్రె శ్రీను తదితరులు ఉన్నారు .

# సెంచరీలతో చెలరేగిపోతున్న విశాఖ సచిన్ "కె ఎ ఎస్ ప్రసాద్"



గాజువాక: పదేళ్ల వయసులోనే క్రికెట్ లో సెంచరీ సాధించి క్రికెట్ క్రీడాభిమానులతో శభాష్ అనిపించుకున్న విశాఖ సచిన్ కె ఎ ఎస్ ప్రసాద్(అభి) అక్కడితో ఆగకుండా తన ప్రతిభకు మెరుగులు పెట్టి, క్రీడాస్ఫూర్తి తో వి డి సి ఏ నిర్వహించే ప్రతీ మ్యాచ్ లలో సెంచరీ చేస్తూ క్రీడాభిమానుల మనసు దోచుకుంటున్నాడు. విశాఖ సచిన్ గా ప్రతీ నోట పిలవబడే ప్రసాద్(అభి) ప్రస్తుతం తాడిచెట్ల పాలెం విశ్వతేజ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్నాడు. రైల్వే ఉద్యోగస్తులైన తల్లి దండ్రులు ప్రోహత్యహంతో వి డి సి ఏ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అండర్16 క్రికెట్ మ్యాచ్ లలో వరుసగా నాలుగు మ్యాచ్ లలో సెంచరీ లు చేసి క్రీడాభిమానులను సందడి చేసాడు. మొదటి మాచ్ 100లో రెండో మ్యాచ్ 102లో మూడవ మ్యాచ్ 111లో నాలుగో మ్యాచ్ లో 117 చేసి హౌరా అనిపించాడు. మరింత ప్రతిభ కనబరుస్తూ అంతర్జాతీయ క్రీడాకారుడుగా జిల్లాకు,రాష్ట్రానికి దేశానికి, పేరు తేవాలని మరో సచిన్ ల అంతర్జాతీయ క్రికెట్ లో ధృవ తార ల వెలుగొందాలని క్రీడాభిమానులు కోరుతున్నారు.

## ప్రతీ ఒక్కరూ మాస్క్ ధరించాలి

### మాకవరపాలెం ఎస్సై కరక రాము

మాకవరపాలెం : ప్రతీ ఒక్కరూ మాస్క్ లు తప్పనిసరిగా ధరించాలని మాకవరపాలెం ఎస్సై కరక రాము తెలిపారు. శనివారం ఆయన మాకవరపాలెం, కొండలఅగ్రహారం, రాచపల్లి గ్రామంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రస్తుతం దేశంతో పాటు జిల్లాలో కూడా కరోనా కేసులు ఎక్కువయ్యాయన్నారు. కావున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజలు చిన్నపాటి అజాగ్రత్తగా ఉన్న భారీ మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందన్నారు. కావున అందరూ కోవిడ్ నిబంధనలు పాటించాలన్నారు. మాస్క్ ధరించడంతో పాటు శానిటైజర్లు తరచూ ఉపయోగించాలన్నారు.

# కార్మికులు రైతులకు వ్యతిరేకంగా కేంద్ర విధానాలుంటే పతనం తప్పదు



గాజువాక: విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో స్టీల్ ప్లాంట్ ఆర్చి వద్ద 45 వ రోజు నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు శిబిరాన్ని మాజీ జి ఎం జె. గంగాధర్, నగర సిఐటియు కార్యదర్శవర్గ సభ్యులు యన్. రామారావులు శనివారం ప్రారంభించారు. అనంతరం వీరినుద్దేశించి జె. గంగాధర్ మాట్లాడుతూ ఈ ప్రాంతం అభివృద్ధి చెందడానికి ముఖ్యభూమిక స్టీల్ ప్లాంట్ పోషించిదని చెప్పడంలో అతిశయోక్తి లేదని ఆయన అన్నారు. అందుకే రాష్ట్రంలో తలసరి ఆదాయం ఉన్న నియోజకవర్గంగా గాజువాక గుర్తింపు పొందిందని ఆయన వివరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా కాకుండా దేశం, రాష్ట్రం అభివృద్ధి చెందేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

నగర సిఐటియు కార్యదర్శవర్గ సభ్యులు యన్. రామారావు మాట్లాడుతూ ప్రభుత్వ విధానాలతో సామాన్య ప్రజలు జీవనం మరింత దుర్భరంగా మారిందని ఆయన విమర్శించారు. వీటికి తోడు ఉపాది భద్రత కొరవడితే కొనుగోలు శక్తి తగ్గి సమాజంలో ఉనికిని కోల్పోతారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తద్వారా సమాజంలో అనిశ్చిత, అభద్రత వల్ల నేరప్రవుర్తి పెరిగి సమాజం మరింత పతనంఅవుతుందని ఆయన వివరించారు.

సమాజ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని తక్షణమే తమ నిరంకుశ పాలనకు స్వస్తి పలకాలి. లేకుంటే ప్రభుత్వం పై ప్రజలు, కార్మికులు, రైతులు, విద్యార్థులు, మేధావులు తదితరలు తిరగబడి తగిన గుణపాఠం చెబుతారని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విశాఖ స్టీల్ ప్లాంట్ లోని సింటర్ ప్లాంట్ నుంచి కార్యకర్తలు, అధికారులు అధికసంఖ్య లో పాల్గొన్నారు.

# స్నేహా ఆర్ట్స్ ఆధ్వర్యంలో ప్రపంచ నాటకరంగ దినోత్సవం



పెద్దాపురం : ప్రపంచ నాటక రంగ దినోత్సవం కార్యక్రమం పెద్దాపురం మండలం చంద్రమాంపల్లిలో స్నేహా ఆర్ట్స్ ఆధ్వర్యంలో జరిగింది. తెలుగునాట రంగాన్ని ప్రపంచ స్థాయికి తీసుకువెళ్ళి, నాటకాన్ని ఇతరదేశాల్లో ప్రదర్శనలు చేసిన బళ్ళారి రాఘవ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు. తెలుగు నాటక రంగానికి జవాసత్వాలను తీసుకువచ్చే భాద్యత ప్రభుత్వం తీసుకోవాలని విజ్ఞాప్తి చేసారు. ప్రపంచనాటక రంగ దినోత్సవాన్ని ఇంటర్నేషనల్ థియ్రేటర్ ఇనిస్టిస్టూట్ ఏర్పాటైన సంవత్సరం ప్రారంభించారని, ఆంధ్రప్రదేశ్ లో కూడా అలాంటి తెలుగునాటక రంగానికి సంబందించిన ఇనిస్టిస్టూట్ ఏర్పాటు చేయాలని, నాటకాల ప్రోత్సాహకానికి కృషి చేయాలని విజ్ఞాప్తి చేసారు. కార్యక్రమంలో స్నేహా ఆర్ట్స్ అధ్యక్షులు గొందేసి రాజా, కార్యదర్శి కేదారి నాగు, పాపేశ్వరరావు, మాగాపు నాగు, రవి,పండు, ప్రజానాట్యమండలి పెద్దాపురం మండల అధ్యక్ష, కార్యదర్శులు ఎమ్.సత్తిబాబు, దారపురెడ్డి కృష్ణ,

డి.సత్యనారాయణ, ఆర్.వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న చేదోడుతో రజకులకు ఆర్థిక చేయూతనిస్తున్న సీఎం జగన్

## - గుడివాడలో కళ్యాణ మండప నిర్మాణానికి సహకారం

## - రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కొడాలి నాని



గుడివాడ : జగనన్న చేదోడుతో రాష్ట్రంలోని రజకులకు సీఎం జగన్మోహనరెడ్డి ఆర్థిక చేయూతనిస్తున్నారని రాష్ట్ర పౌరసరఫరాలు , వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు ( నాని ) చెప్పారు . శనివారం కృష్ణాజిల్లా గుడివాడ పట్టణం రాజేంద్రనగర్లోని నివాసంలో మంత్రి కొడాలి నానిని రజక సంఘం పట్టణ అధ్యక్షుడు నైనవరపు శేషుబాబు , నాయకులు కూరేటి శ్యామ్ కుమార్ , నాగేశ్వరరావు , పెనుమూడి నాగేశ్వరరావు , ప్రభు , పోలుకొండ ప్రసాద్ , జూనియర్ జమదగ్ని తదితరులు కలిశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధనియాలపేట చెరువు సమీపంలోని గంగానమ్మ గుడి దగ్గర ఉన్న స్థలంలో ఏప్రిల్ 13 వ తేదీన రజక సంఘం ఆధ్వర్యంలో కళ్యాణ మండప నిర్మాణానికి శంఖుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రావాలంటూ మంత్రి కొడాలి నానిని ఆహ్వానించారు . సంఘ సభ్యులు , నాయకుల సహకారంతో కళ్యాణ మండపాన్ని నిర్మిస్తున్నామని తెలిపారు . ప్రభుత్వం ద్వారా కళ్యాణ మండప నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేయించాలని వారు కోరారు . అనంతరం మంత్రి కొడాలి నాని మాట్లాడుతూ గుడివాడలో రజక సంక్షేమ సంఘం కళ్యాణ మండపాన్ని నిర్మించేందుకు కృషి చేయడం అభినందనీయమన్నారు . ఈ కళ్యాణ మండపం నిర్మాణానికి ప్రభుత్వం ద్వారా సహకారం అందేలా చూస్తానని చెప్పారు . రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలకు సంబంధించి క్యాలెండర్ను ప్రకటించిందన్నారు . మొత్తం 23 పథకాలను అందజేయడం జరుగుతోందన్నారు . రాష్ట్రంలో ఉన్న ప్రతి పౌరుడికీ ఒకటికి మించి పథకాలను ప్రభుత్వం అందిస్తోందన్నారు . ఈసారి కొత్తగా ఈబీసీ నేస్తం పథకాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు . జగనన్న వసతి దీవెన , విద్యా దీవెన , రైతులకు వడ్డీలేని రుణ పథకం , డ్వాక్రా మహిళలకు వడ్డీలేని రుణాలు , పంటల బీమా , రైతుభరోసా , మత్స్యకార భరోసా , జగనన్న విద్యా కానుక , వైఎస్సార్ చేయూత , వైఎస్సార్ వాహన మిత్ర , వైఎస్సార్ కాపునేస్తం , ఎంఎస్ఎంఈలకు ప్రోత్సాహకాలు , నేతన్న నేస్తం , వైఎస్సార్ ఆసరా , జగనన్న తోడు , జగనన్న చేదోడు , అమ్మ ఒడి , ఈబీసీ నేస్తం వంటి పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామన్నారు . ముఖ్యంగా చేతి వృత్తులపై ఆధారపడి జీవించే రజకులు , నాయీబ్రాహ్మణులు , టైలర్ల సమస్యలను సీఎం జగన్మోహనరెడ్డి ప్రజాసంకల్ప యాత్రలో దగ్గర నుండి చూశారన్నారు . అధికారంలోకి వచ్చిన తర్వాత వీరిని ఆదుకుంటానని హామీ ఇచ్చారన్నారు . అన్నట్టుగా జగనన్న చేదోడు పథకాన్ని ప్రవేశపెట్టారని చెప్పారు . సొంత షాపులున్న రజకులు , నాయీబ్రాహ్మణులు , టైలర్లకు ఏటా రూ .10 వేలు చొప్పున ఆర్థికసాయాన్ని అందజేస్తున్నారని తెలిపారు . ఇంకా అర్హులై , జగనన్న చేదోడు పథకం అందని వారు ఉంటే వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు . కుటుంబ నెలవారీ ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో రూ .10 వేల లోపు , పట్టణ ప్రాంతాల్లో రూ . 12 వేల లోపు ఉండాలన్నారు . జగనన్న చేదోడు పథకానికి బీసీ వర్గానికి చెందిన రజకులు , నాయీబ్రాహ్మణులు , అన్ని కులాలకు చెందిన టైలరింగ్ వృత్తి చేసే వారు అర్హులని మంత్రి కొడాలి నాని చెప్పారు .

# మెగా పవర్స్టార్ రామ్చరణ్ జన్మదిన వారోత్సవాలు



విశాఖపట్నం : మెగా పవర్స్టార్ రామ్చరణ్ జన్మదిన వారోత్సవాలు సందర్భముగా తే21.03.2021దీ నుండి తే27.03.2021దీ వరకు ఉత్తరాంధ్ర చిరంజీవి యువత అధ్వర్యంలో స్థానిక వైజాగ్ వుడా చిల్డ్రన్స్ దియేటర్లో రామచరణ్ జన్మదిన వేడుకలు గణంగా జరిగినవి.

ఈ కార్యక్రమానికి ఉత్తరాంధ్ర అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అఖిల భారత మెగాప్యామిలీ యువత అధ్యక్షులు ఆర్.స్వామి నాయుడు పిలుపు మేరకు , ఉత్తరాంధ్ర మెగాప్యామిలీ అధ్యక్షులు పోలా రౌతు వెంకటరమణ మరియు అఖిలభారత మెగాప్యామిలీ ఉపాధ్యక్షులు అద్వర్యములో సేవాగ్రహీత లకు సన్మానం , మెమోంటోలు అందించడం జరిగినది.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా సినీనటులు శర్వానంద్ చేతులుమీదుగా సన్మానం మెమోంటోలు జరిగినవి. అందులో భాగంగా విజయనగరం జిల్లా మెగా ఫ్యామిలీ అధ్యక్షులు రాంకిగారికి పలు సేవాకార్యక్రమాలు చేసినందుకుగాను సన్మానం మెమోంటోలు అందజేశారు. విజయనగరం అభిమానులు జిల్లా అధ్యక్షులు ఒమ్మిశ్రీను,నానాజీ, చక్రవర్తి,సతీష్, రాజు, చంటి, రంగ, గెంజిపేట శ్రీను,దుప్పాడ చందు, శుభాకాంక్షలు తెలియ చేసారు.

# సూర్యభగవానుని సేవలో సుమ

**- శ్రీకూర్మనాధుడుని దర్శించుకుని ప్రత్యేక పూజలు**



అరసవల్లి : ప్రముఖ టివి యాంకర్,నటి సుమ అరసవల్లి శ్రీసూర్యనారాయణ స్వామిని శనివారం దర్శించుకున్నారు. అరసవల్లి విచ్చేసిన ఆమెకి తైక్వాండో శ్రీను ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆమె సూర్యనారాయణ స్వామిని దర్శించుకుని ప్రత్యేకంగా పూజలు చేసారు. ఆలయ ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకరశర్మ ఆద్వర్యంలో అర్చకులు అనివెట్టి మండపంలో సుమకి ఆశీర్వచనాలను అందించారు. అరసవల్లి ఇ.ఓ హరి సూర్యప్రకాష్ ఆమెకి తీర్ధప్రసాదాలను,జ్ఞాపికను అందజేసారు. ఈ సందర్భంగా సుమ మాట్లాడుతూ తొలిసారి అరసవల్లి శ్రీసూర్యనారాయణ స్వామిని దర్శించుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. సూర్యనారాయణ స్వామి దేవాలయం కోసం విన్నానని కాకపోతే మొదటి సారి దర్శించుకోవడానికి ఈ రోజు రావడం జరిగిందన్నారు. స్వామి వారిని దర్శించుకోవడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానన్నారు. కార్యక్రమంలో తైక్వాండో శ్రీను,వైశ్యరాజు మోహన్ ,అరసవల్లి పాలక మండలి సభ్యురాలు యామిజాల గాయిత్రి, సుమ అభిమాన సంఘం ప్రతినిధి మురళీ,శిర రాజు,మణి తదితరులంతా పాల్గొన్నారు.

కూర్మనాధున్ని దర్శించుకున్న సుమ

గార మండలంలోని ప్రసిద్ధి చెందిన శ్రీకూర్మనాధస్వామిని కూడా సుమ దర్శించుకున్నారు.డోలోత్సవం జరుగుతున్న వేళ రద్దీగా ఉన్న శ్రీకూర్మనాధ స్వామి ఆలయంలో కార్యనిర్వహణాధికారి విజయ్ కుమార్ సుమకి దగ్గరుండి దర్శనం చేయించారు. ఆలయ అర్చకులు శ్రీకూర్మం దేవస్థానం విశిష్టతను సుమకి తెలియజేసారు.

శ్రీకూర్మనాధ స్వామి దర్శనం అనంతరం ఆలయంలో మహాలక్ష్మీ అమ్మవారిని కూడా దర్శించుకుని ఆమె పూజలు చేసారు.

# అచంచలమైన దైవభక్తి ఆదివాసీల సొంతం

*- ప్రకృతి ఒడిలో జీవించడం గొప్ప వరం*

*- పరమ మతస్తుల ప్రలోభాలకు లొంగవద్దు*

*- ఏకలవ్యుడు, భక్తకన్నప్ప వంటి గొప్ప భక్తులెందరో ఆదివాసీయులే*

*- విశాఖ శ్రీ శారదా పీఠం ఉత్తర పీఠాధిపతులు స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామి వారు*

*- ఏజెన్సీలో ముగిసిన హిందూ ధర్మ ప్రచార యాత్ర*





**హిందూ ధర్మ ప్రచార యాత్రలో భాగంగా విశాఖ అటవీ ప్రాంతాల్లో పర్యటిస్తూ ఆదివాసీలకు ఆశీస్సులు అందిస్తున్న స్వాత్మానందేంద్ర సరస్వతీ స్వామివారు**

పాడేరు / హుకుంపేట : ఆదివాసీల్లో దైవభక్తి అచంచలమైనదని అన్నారు విశాఖ శ్రీ శారదాపీఠం ఉత్తర పీఠాధిపతులు స్వాత్మానందేంద్ర సరస్వతీ స్వామి. భగవంతుడిని తనలో ఐక్యం చేసుకోవాలన్న తపన గిరిజనులకు ఎక్కువగా ఉంటుందని చెప్పారు. ఏకలవ్యుడు, భక్తకన్నప్ప వంటి గొప్ప భక్తులెందరో ఆదివాసీలేనని గుర్తుచేశారు. ప్రకృతి ఒడిలో జీవించడం గొప్పవరమని, పర మతస్తుల ప్రలోభాలకు లొంగవద్దని హితవు చెప్పారు. విశాఖ శ్రీ శారదాపీఠం చేపట్టిన హిందూ ధర్మ ప్రచార యాత్ర విశాఖ ఏజెన్సీలో మూడో రోజూ కొనసాగింది. ఉత్తర పీఠాధిపతులు స్వాత్మానందేంద్ర సరస్వతీ స్వామి శనివారం పాడేరు, ఉక్కుర్భ, అడ్డుమండ, హుకుంపేట, సంతబయలు, మఠం, కిండంగి అటవీ ప్రాంతాల్లో యాత్ర నిర్వహించారు. పాడేరు మోదకొండమ్మ అమ్మవారి ఆలయాన్ని సందర్శించారు. ఉమా నీలకంఠేశ్వర స్వామి ఆలయంలో రుద్రహోమానికి హాజరయ్యారు. ఆలయ పంచాంగాన్ని ఆవిష్కరించారు. అంతకుముందు ఉక్కుర్భలోని భీమలింగేశ్వర స్వామి ఆలయాన్ని అడ్డుమండ శివాలయాన్ని సందర్శించారు. కిండంగి గ్రామాన్ని సందర్శించి ఆదివాసీలతో ముచ్చటించారు. మఠం గ్రామంలో ఆంధ్ర వనవాసీ కళ్యాణాశ్రమ్ సంస్థ నిర్వహిస్తున్న అనాధ బాలల గురుకులాన్ని సందర్శించారు. అక్కడి గిరిజనులకు చీరలు పంపిణీ చేశారు. ఆశ్రమ విద్యార్థులు అనేక శ్లోకాలను వల్లె వేసి స్వాత్మానందేంద్ర స్వామి ప్రశంసలు అందుకున్నారు. మఠంలో ఆదివాసీలు ఆరాధ్య దైవంగా భావించే మత్స్యదేవుని క్షేత్రాన్ని స్వామీజీ సందర్శించారు. శనివారంతో హిందూ ధర్మ ప్రచార యాత్ర విశాఖ ఏజెన్సీలో ముగిసింది.

## చోడవరం ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ప్రమాదం

*- టెన్త్ విద్యార్థికి తీవ్ర గాయాలు*



చోడవరం: - ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద శనివారం సాయంత్రం ప్రమాదం చోటుచేసుకుంది. మాడుగుల గ్రామానికి చెందిన శ్రీనాథ్ సురేంద్ర చోడవరంలో ప్రైవేట్ స్కూల్లో టెన్త్ చదువుతున్నాడు. సాయంత్రం ఇంటికి వెళ్లేందుకు చోడవరం ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద రన్నింగ్ లో ఉన్న బస్సు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు క్రింద పడడంతో విద్యార్థి చేతికి తీవ్ర గాయమైంది. దీనికి సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

## పరవాడ వారపుసంతవేలం పాట 2,51,000



పరవాడ : పరవాడ గ్రామపంచాయతీ 2021-22 సంవత్సరమునకు గాను వారపు సంత మరియు కమేల వేలంపాట శనివారము స్ధానిక పంచాయితీ అఫీసులో నిర్వహించారు. ఈవారపు సంత 2,51000/- జాగరపు మంగరాజు కైవసము చేసుకున్నారు.కమేళ 13,200/- గండి చంద్రావు పాట పాడి కైవసము చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్ పిడిఒ హేమసుందర్ రావు, పరవాడ కార్యదర్శి అచ్యుతరావు,వైసిపి సిఇసీ సభ్యులు పైలశ్రీనువాసురావు, పరవాడ నూతనసర్పంచ్ సిరపురపు అప్పలనాయుడు, వైసిపి జిల్లా ప్రదాన కార్యదర్శి చుక్కరామునాయుడు,వైస్ సర్పంచ్ బండారురామారావు,పిఎమ్ సి చైర్మన్ పైలహరేష్ ,పైలటివిఅప్పారావు, పోతలఅప్పలనాయుడు తథితర్లు పాల్గోన్నారు.

## వైస్ చాన్సలర్ ప్రొ,, ప్రసాద్ రెడ్డి నిర్లక్ష్య ధోరణితోనే

# ఏ యు విద్యార్థులకు కరోనా వ్యాప్తి

**- విద్యార్థుల సంక్షేమాన్ని గాలికి వదిలేసి రాజకీయాలు చేస్తున్నారు**

**-వీసీ ప్రసాద్ రెడ్డి ని తక్షణమే భర్తరఫ్ చేయాలి**

**- ఏపీ టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.వి.ప్రణవ్ గోపాల్ డిమాండ్**



విశాఖపట్నం : ఆంధ్ర యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలలో 59 మంది విద్యార్థులకు పైగా కరోనా వ్యాపించడంపై ఎపి టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.వి.ప్రణవ్ గోపాల్ ఉపకులపతి ఆచార్య ప్రసాద్ రెడ్డి నిర్లక్ష్యం పై ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఆంధ్ర యూనివర్సిటీ లో ఉపకులపతి ఆచార్య ప్రసాద్ రెడ్డి అవలంబిస్తున్న విధానాలే విద్యార్థులకు కరోనా వ్యాపించడానికి కారణమయ్యాయని, విద్యార్థుల సంక్షేమాన్ని గాలికి వదిలేసి నిర్లక్ష్య ధోరణితో రాజకీయ నాయకుల చుట్టూ ప్రదక్షిణాలు చేసి ఆంధ్ర యూనివర్సిటీ పేరుప్రతిష్టలతోపాటు, విద్యార్థుల అభివృద్ధికి అవరోధంగా మారాడని, ఆంధ్ర యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ను తక్షణమే భర్తరఫ్ చేయాలని,అతనిపై ఎపిడెమిక్ డిసీజస్ యాక్ట్ ప్రకారం అతనిని అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.

కళాశాలలో విద్యార్థులకు భౌతిక దూరం పాటించడంలోనూ ,మాస్కులు ధరించమని అవగాహన కల్పించడంలోనూ , విద్యార్థులు కళాశాల కు వచ్చినప్పుడు కనీసం థర్మామీటర్ తో కూడా టెంపరేచర్ చూడలేని దుస్థితిలో ఆంధ్ర యూనివర్సిటీ అధికారులు ఉన్నారంటే విద్యార్థుల ఆరోగ్యం పట్ల, వారి భవిష్యత్తు పట్ల ఎంత నిర్లక్ష్యంగా ఉన్నారో ఈ సందర్భంగా మనకు అర్థమవుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఇటీవల మున్సిపల్ ఎలక్షన్స్ అయిన తర్వాత తరగతి గదులను శానిటైజ్ చేయించ కుండా నిర్లక్ష్యంతో వ్యవహరించిన కారణంగానే విద్యార్థులు కరోనా వ్యాధి బారిన పడ్డారని, మూడు రోజుల ముందే విద్యార్థులకు కరోనా లక్షణాలు కనిపించినప్పుడు కూడా విజయసాయి రెడ్డి చుట్టూ ప్రదక్షణలు చేయడం, రాజకీయాలు చేయడం మినహా విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించి తల్లిదండ్రులు అభద్రతా భావాన్ని పెంపొందించారని , ఒక్కక్షణం కూడా ఆంధ్ర యూనివర్సిటీ ఉపకులపతిగా ప్రసాద్ రెడ్డి కొనసాగే హక్కు లేదని ప్రభుత్వం తక్షణమే అతనిని బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.

విద్యార్థులు కరోనా బారిన పడకుండా రాష్ట్రవ్యాప్తంగా కళాశాలల్లో యూనివర్సిటీలలో 18 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్క విద్యార్థికి ఉచితంగా కరోనా వ్యాక్సిన్ వేయించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

18 సంవత్సరాల లోపు విద్యార్థినీ విద్యార్థులకు కూడా కరోనా ప్రబలకుండా తగిన జాగ్రత్తలు రాష్ట్రప్రభుత్వం తీసుకొని కరోనా వ్యాధి నుండి విద్యార్థులను రక్షించాలని ఈ సందర్భం గా డిమాండ్ చేశారు.

# విశాఖ చేరిన ఉక్కు.సత్యాగ్రహ యాత్ర

**- స్వాగతం పలికిన కార్మిక ప్రజా సంఘాల జేఏసీ**




విశాఖపట్నం : సామాజిక కార్యకర్త జర్నలిస్టు తోట సురేష్ మార్చి 12న గుంటూరు లో ప్రారంభమైన ముక్కు సత్యాగ్రహ పాద యాత్ర జీవీఎంసీ గాంధీ విగ్రహం కు శనివారం సాయంత్రం చేరింది.ఈ సందర్భంగా ఉక్కు పరిరక్షణ కార్మిక ప్రజా సంఘాల జేఏసీ నాయకులు కార్యకర్తలు తోట సురేష్ కు ఉక్కు పరిరక్షణ కార్మిక. ప్రజా సంఘాల జేఏసీ వైస్ చైర్మన్ ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు. పడాల రమణ సిఐటియు నగర అధ్యక్షులు ఆర్ కె ఎస్ వి కుమార్ 31 వ వార్డు కార్పొరేటర్ తెలుగుదేశం నాయకులు వానపల్లి రవి కుమార్ పూలమాలలు వేసి ఘన స్వాగతం పలికారు.. గాంధీ విగ్రహానికి తోట సురేష్ ఇతర నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు అనంతరం పడాల రమణ అధ్యక్షతన జరిగిన సభలో నాయకులు మాట్లాడుతూ విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం ఎంతటి త్యాగానికైనా ప్రజలు సిద్ధం కావాలని విశేష త్యాగాలు పోరాటాల ఫలితంగా సాధించుకున్న విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ విదేశీ సంస్థలకు కట్టబెట్టడం కోసం ప్రభుత్వం ప్రయత్నిస్తుందని లాభనష్టాలుతో సంబంధం లేకుండా ప్రభుత్వరంగ సంస్థల ఏ లెన్సు బిహెచ్ఎల్ రైల్వే స్టీల్ ప్లాంట్ బ్యాంకు లు ఇన్సూరెన్స్ బిఎస్ఎన్ఎల్ తదితర ప్రైవేటీకరణ చేస్తూ దేశ సంపదను ప్రైవేటు పెట్టుబడిదారులకు పెడుతున్నారని ఆరోపించారు . దేశ అభివృద్ధి కోసం ఉపాధి కల్పన కోసం ఒక్క పరిశ్రమ కూడా సాధించలేని చేతకాని దద్దమ్మ మోడీకి ప్రజల సంపద అయిన ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మే హక్కు ఎవరిచ్చారని ప్రశ్నించారు ఐదేళ్లు ప్రధానిగా దేశాన్ని అభివృద్ధి చేయాలని ప్రజలు గెలిపిస్తే దేశ భక్తి పేరుతో దేశాన్ని దోచుకు తినే టువంటి మోడీ అమిత్ స్ జోడి గా అంబానీ ఆదోని వేదాంత వంటి స్వదేశీ పెట్టుబడిదారులను పెంచి పోషిస్తున్నారని అన్నారు రైతాంగ సమస్యల పరిష్కారం కోసం మూడు నెలల చట్టాలకు వ్యతిరేకంగా నెలల తరబడి దేశరాజధానిలో పోరాటం చేస్తున్న రైతుల పై శత్రు దేశాల మీద దాడి చేసినట్లుగా మన భారతదేశ అన్నదాత రైతన్న మీద ల దాడి చేస్తున్నారని ఆరోపించారు ముఖ్యంగా ఆంధ్ర రాష్ట్రం పై కేంద్ర ప్రభుత్వం కచ్చ కక్షసాధింపు చర్యలు చేపట్టిందని అందులో భాగంగానే విభజన హామీలు చట్టాలను అమలు చేయకపోగా నిన్న స్టీల్ప్లాంట్ నేడు విశాఖ రైల్వేజోన్ తరలింపు వంటి చర్యలు పూనుకుంటున్నారని ఇకనైనా విశాఖ ప్రజానీకం ఆంధ్ర రాష్ట్ర ప్రజానీకం ఎదిరించి పోరాడకపోతే భవిష్యత్తులో మన జీవన ప్రమాణాలు ప్రమాదం ఏర్పడుతుందని తెలిపారు పాదయాత్ర చేస్తున్న టాటా సురేష్ మాట్లాడుతూ గాంధీజీ గాంధీజీ స్ఫూర్తి గా ఉక్కు ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా చేపట్టిన ఈ సత్యాగ్రహ యాత్ర నగరంలో అన్ని నియోజకవర్గాలను పర్యటిస్తూ ప్రజల్ని చైతన్యవంతం చేస్తామని,తెలిపారు ఈ కార్యక్రమంలో. ఏ ఐ టి యు సి జిల్లా నాయకులు జి. వామన మూర్తి..,కే. సత్యనారాయణ.లింగాల వెంకటేష్. కోటాన. ఆనంద్.. సిఐటియు నాయకులు పి వెంకట్ రెడ్డి. అప్పలరాజు. వెంకట్రావు. కామేశ్వరరావు.. డివైఎఫ్ఐ నగర కార్యదర్శి. రాజు. ఎస్ఎఫ్ఐ కార్యదర్శి నాయుడు

ఐద్వా నగర కార్యదర్శి. ప్రియాంక. బ్యాంకు ఉద్యోగుల సంఘం నాయకులు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు

## సీతమ్మదార రాకెట్ పార్క్ ని సందర్శించిన 14వ వార్డ్ కార్పొరేటర్ కటారి అనిల్ కుమార్ రాజు




సీతమ్మధార : విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె కె రాజు ఆదేశాల మేరకు శనివారం జీవీఎంసీ 14వ వార్డు కార్పొరేటర్ కటారి అనిల్ కుమార్ రాజు సీతమ్మధార రాకెట్ పార్క్ ను సందర్శించారు. స్నిపర్ పార్క్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు రాకెట్ పార్క్ ను పీపీపీ మోడ్ లో అభివృద్ధి చేసుకోవడానికి ముందుకు వచ్చారు. అభివృద్ధిలో భాగంగా ర్వ ఆర్డబ్ల్యూఎ వారు 1:2 రేషియోలో ఇంటర్నల్ డోవలప్మెంట్ చేసుకోవడానికి అంగీకరించారు. జీవీఎంసీ నిధులతో కాంపౌండ్ వాల్ మరమ్మతులు టాయిలెట్స్,ఇరిగేషన్ సదుపాయం, కల్పించటకు, అంచనాలు తయారు చేయడానికి సంబంధిత అధికారులు పార్కు మొత్తం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఈ రాజారావు, ఈ ఈ మెహర్ బాబా, ఏ డి హెచ్ దామోదర్ , డీ ఈ ఈ ప్రసాద్ , ఏ ఈ సురేష్ మరియు ఆర్ డబ్ల్యు ఏ కార్యవర్గసభ్యులు హరివర్మ, విశ్వనాధ వర్మ, శివాజీరాజు,ఆర్ వి కృష్ణరాజు, డి ఎస్ వర్మ, శ్రీనివాస్ రాజు, ధనరాజ్ తదితరులు హాజరైనారు.





# మచ్చల నివారణకు



ప్రపంచంలో ప్రతి ఒక్క మహిళ కూడా హీరోయిన్ లాగా ఉండాలనే అనుకుంటుంది. కానీ ఎక్కడా? ఆ అందం అందరికి రాదు కదా. అలా అందంగా కనపడాలని మొహంపై ఎక్కువగా క్రీమ్స్ రాయడం వలన మొదట్లో బాగున్నా, పోను పోను మొహంపై అక్కడక్కడ నల్లని మచ్చలు ఏర్పడుతుంటాయి. ఈ మచ్చలను గిచ్చేసి, గోకేసి మొహాన్ని మరింత చెత్తగా చేసుకోకుండా, వంటింట్లోనే ఉండే వస్తువులతో మచ్చలను తొలగించేసి, మొహాన్ని కాంతివంతంగా చేసుకోవడంలో కొన్ని పద్ధతులు... అలోవేరా(కలబంద)ను వాడటం వలన మీ చర్మంపై ఉం డే మొటిమలు మచ్చలు పోయి, మొహం కాంతివంతంగా కనిపిస్తుంది. వెల్లుల్లిలో ఎక్కువ ఘాటుదనంతో పాటు, సల్ఫర్ కూడా ఉండడం వలన చర్మంపై ఉండే నల్లని మచ్చలకు విరుగుడుగా పని చేసి, ముఖాన్ని అందంగా మెరిసేలా చేస్తుంది. ఏ కాలంలో అయిన వాడె ఏకె%క వస్తువు తేనే. ఈ తేనే వలన చర్మం, జుట్టు వంటి వాటికే కాక మొహాన్ని కూడా కాంతివంతంగా తయారుచేస్తుంది. నిమ్మరసం జిడ్డును కోరికేస్తుంది. దీనివల్ల మొహం పైన ఉండే జిడ్డు మరి యు నల్లని మచ్చలను తొలగించేసి మంచి రంగును అందిస్తుంది. ఆలుగాద్దను బాగా దంచితే వచ్చే రసాన్ని నల్లటి మచ్చలపై పూసి మర్దనా చేయడం వలన నల్లటి మచ్చలు కనిపించకుండ పోతాయి. ఉల్లిపాయలను బాగా దంచి, ఆపేస్ట్‌ను నల్లమచ్చలపై రాస్తేమచ్చలు పోయి, మొహం మెరిసిపోతుంది. ముఖంలో కణాలు పోయి మృదువు, కాంతివంతంగా ఉండటానికి

మృదువుకణాలు పోయి మృదువు,కాంతివంతంగా ఉండటానికి పాలు తీసు కుని అందులో చిటికెడు పసుపు, రెండు చెంచాల గంధం పొడి కలిపి మిశ్రమం లా చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి రాసుకుంటే మృతకణాలు తొలగి పోయి మృదువుగా ఉంటుంది. పావు చెంచా పాల పొడిలో కొద్దిగా తేనె కలిపి ముఖానికి మర్దన చేయాలి. పది నిమషాల య్యాక చల్లటి నీళ్ళతో కడిగి ముఖా నికి మాయిశ్చరె%జర్ రాసుకుంటే చర్మం కాంతివంతంగా మారుతుంది. కమలా ఫలం తోలును ఎండబెట్టి పొడిచేసి అందులోతగినంత పెరుగు కలిపి మిశ్రమం లా తయారు చేసి ముఖం, మెడకు పూట వేసి పావుగంటయ్యాక కడిగేస్తే మేను నిగారింపు సొంతం.

# మతిమరుపు మాయం



చాలా తలనొప్పిగా ఉంది. అలా క్యాంటీన్ కెళ్లి ఓకప్పు కాఫీ తాగొద్దాం రా... అంటు తన స్నేహితురాలిని పిలిచింది రమ్య. నిజమే మరి పని ఎక్కువగా ఉన్నప్పుడో లేదా చిరాకుగా ఉన్నప్పుడో కప్పు కాఫీ తాగితే ఆ హాయే వేరంటారు కాఫీ ప్రియులు. మరలాంటి కాఫీలో ఉండే కెఫిన్, కాఫీ ప్రియులందరి హృదయాలను దోచుకుంటూ మనిషిలో ఎన్నో రుగ్మతలను దూరం చేయడంలో తన వంతు పాత్రను పోషిస్తుందని నిపుణులంటున్నారు.

ముఖ్యంగా ప్రతిరోజూ మూడు కప్పు లకంటే కాఫీ తాగే మహిళల్లో వయసు పెరిగే కొంది వచ్చే మతిమరుపును రాకుండా చేస్తుందని ఇటీవల జరిగినన పరిశోధనలో తేలింది.

క్రమం తప్పకుండా కాఫీ తాగే మహిళల్లో మంచి ఫలితాలుంటాయని పరిశోధకులు అంటున్నారు. ఎవరె%తే రోజుకు మూడు కప్పు లు కాఫీ తాగుతారో వారు విన్న లేదా మాట్లాడిన మాటలకంటే చూసిన దృశ్యాలను ఎక్కువ కాలం గుర్తుంచుకుంటారు.


కెఫిన్ ఉత్సాహాన్ని, చలాకీతనాన్ని కలిగించే ఔషధంగా పనిచేస్తుంది. ఇంటర్వ్యూకు వెళ్ళే అరగంట ముందు అమ్మ ఇచ్చే ఓ కప్పు కాఫీని తాగితే ఎన్నో సత్ఫలితాలను కలుగజేస్తుందంటున్నారు. త్వరగా స్పందించే గుణాన్ని, ఆలోచింపజేసే సామర్థ్యాన్ని, కాఫీ పెంపొందిస్తుందట. అంతేకాదు, నిస్సత్తువను మాయం చేసి దాని స్థానే ఎంతో ఉత్సాహాన్ని కలుగజేస్తుంది.

తలనొప్పి, మె%గ్రెయిన్ నుంచి ఉపశమనాన్ని కలిగించే మెడిసిన్‌గా కూడా కెఫిన్ పనిచేస్తుంది. ఒక కప్పు కాఫీని సేవించడం ద్వారా ఒక డోసు ఆస్ప్రిన్ మాత్రలను తీసుకున్న దానితో సమానం.

కాఫీని సేవిస్తే అస్తమా రోగులకు ఎంతో ఉపశమనం కలుగుతుందంటున్నారు.

ఉదయం ఒక కప్పు కాఫీ తాగితే శ్వాస తీసుకోవడంలో ఎటువంటి ఇబ్బంది కలగదని నిపుణులంటున్నారు.దంత సమస్యలు రాకుండా నియంత్రిస్తుంది. కాఫీ విత్తనాలు, తేయాకులో ఉండే సుగుణాలు దంతాలపై బ్యాక్టీరియా చేరకుండా కాపాడుతుంది.

# మొక్కజొన్నతో మరింత ఆరోగ్యం




వర్షాకాలంలో చలిచలిగా ఉన్నపుడు వేడివేడి మొక్కజోన్న కంకితో ఎంత ఉల్లాసంగా తినేస్తామో.. అలాంటి మొక్కజొన్న గింజలు తినటం ఆరోగ్యానికి ఎంతోమేలు చేస్తుంది. దీనిని సాధార ణంగా జొన్నలని కూడా అంటారు. ఈ మొక్కజొన్న గింజలను వివిధ రకాలుగా వండుతారు. కండెలుగా వున్నప్పుడే వాటిని తీపివిగా తినేయ వచ్చు. లేదా వాటికి మసాలాలు, కారాలు కూడా తగిలించి తింటారు. గ్రేవీలో వేసి ఫ్రైడ్‌రె%స్‌తో కలిపి తినవచ్చు. లేదా ఉల్లిపాయ, పచ్చి మిర్చీ వంటి వాటితో కూడా చేర్చి సాయంకాలం వేళ మంచి చిరుతిండిగా తినేయవచ్చు. మొక్కజొన్న కండెలను సాధారణంగా మనం నిప్పులపై వేడిచేసి బాగా కాలిన తర్వాత తింటాం. లేదా కాల్చిన మొక్కజొన్న కండెలకు వివిధ కారాలు, ఉప్పులు రాసికూడా తినేస్తాం. మొక్కజొన్న తినటం రుచే కాదు, అనేక ఆరోగ్య ప్రయోజనాలను కూడా పొందవచ్చు.

**మొక్కజొన్న కండెలలోని ఆరోగ్య ప్రయోజనాలు:**

జీర్ణక్రియను పెంపొందిస్తుంది. మొక్కజొన్నలో పీచు పుష్కలంగా ఉంటుంది. అది జీర్ణక్రియకు బాగా పనిచేస్తుంది.ఆహారంలో పీచు వుంటే అది మలబద్దకం, మొలలు వంటి వ్యాధులు రాకుండా కాపాడుతుంది. పేగు కేన్సర్ అరికడుతుంది.తమొక్కజొన్నలో కావలసినన్ని లవణాలు లేదా మినరల్స్ వుంటాయి. పసుపురంగులో వుండే ఈ చిన్న గింజలలో మినరల్స్ అధికం. మెగ్నీషియం, ఐరన్, కాపర్, ఫాస్ఫరస్ వంటివి కూడా వీటిలో వుండి ఎముకలు గట్టిపడేలా చేస్తాయి. మీ ఎముకల విరుగుట అరికట్టటమేకాక, మీరు పెద్దవారయ్యే కొద్ది కిడ్నీలను కూడా ఆరోగ్యంగా వుంచుతాయి. చర్మ సంరక్షణ-మొక్కజొన్నలో యాంటీ ఆక్సిడెంట్లు వుంటాయి. ఇవి చర్మాన్ని కాంతివంతంగా వుంచి ఎప్పటికి చిన్నవారుగా కనపడేలా చేస్తాయి. మొక్కజొన్న గింజలు తినటమే కాక, ఈ విత్తనాల నూనె కనుక చర్మానికి రాస్తే, దీనిలో వుండే లినోలె యాసిడ్ చర్మమంటలను, లేదా ర్యాష్‌లను కూడా తగ్గిస్తుంది. రక్తహీనతను అరికడతాయి. రక్తహీనత అంటే మీలోని ఎర్ర రక్తకణాల సంఖ్య ఐరన్ లేకపోవటం వలన గణనీయంగా పడిపోతుంది. మరి మీరు తినే స్వీట్ మొక్కజొన్న విటమిన్ మరియు ఫోలిక్ యాసిడ్‌లు కలిగి మీలో రక్తహీనత లేకుండా చేస్తుంది. కొల్లెస్టరాల్ నివారణ చేస్తాయి. శరీరంలో లివర్ కొలెస్టరాల్‌ను తయారు చేస్తుంది. రెండు రకాల కొలెస్టరాల్ తయారవుతుంది. అవి హెచ్‌డిఎల్ మరియు చెడు కొలెస్టరాల్ అయిన ఎల్‌డిఎల్. నేటి రోజులలో కొవ్వు అధికంగా ఉండే ఆహారాలు చెడు కొలెస్టరాల్‌ని పెంచి గుండెను బలహీనం చేసి గుండె సంబంధిత వ్యాధులు కలిగిస్తున్నాయి. తీపి మొక్కజొన్నలో ఉండే విటమిన్ సి, కేరోటియాయిడ్లు మరియు మయో ప్లేవినాయిడ్లు మీ గుండెను చెడు కొలెస్టరాల్ నుండి కాపాడుతాయి. శరీరంలో రక్తప్రసరణ అధికం చేస్తాయి. తగర్భవతులకు ఈ ఆహారం ప్రధానం-గర్భవతి మహిళలు తమ ఆహారంలో మొక్కజొన్న తప్పక కలిగి ఉండాలి. దీనిలో వుండే ఫోలిక్ యాసిడ్ గర్భవతి మహిళలకు మంచి ప్రయోజనం చేకూరుస్తుంది. కాళ్ళు చేతులు, వారికి వాపురాకుండా చేస్తాయి. ఫోలిక్ యాసిడ్ తగ్గితే అది బేబీ బరువును తక్కువ చేస్తుంది. కనుక మొక్కజొన్న తింటే, తల్లికి, బిడ్డకు కూడా ప్రయోజనమే.కనుక మీ ఆహారంలో తగినంత మొక్కజొన్న ఆహారం చేర్చి తినండి. దానివలన వచ్చే వివిధ ఆరోగ్య ప్రయోజనాలను పొందండి. వివిధ రోగాలను తగ్గించుకోండి. ఆరోగ్యంగా ఉండండి.

# చిన్నారుల్లో చెవుడుకు కారణాలు



కొందరిలో పుట్టుకతోనే, తల్లి గర్భంలో ఉన్నప్పుడు వాడిన మందులు, ఇన్‌ఫెక్షన్లు, పిండం అభివృఎద్ధి చెందడంలో మార్పులు రావడం లాంటి కారణాల వల్ల లోపాలతో పుట్టవచ్చు. రుబెల్లా, టాక్సోప్లాస్మోసిస్, సైటోమెగాలో వైరస్, సిఫిలిస్ (తల్లిదండ్రుల ద్వారా సంక్రమించే వ్యాధి), హెర్పిస్ సింప్లెక్స్, గవదబిళ్లలు, తట్టు, మెదడువాపు లాంటి ఇన్‌ఫెక్షన్లు వచ్చినప్పుడు చిన్నారుల్లో చెవుడుకు కారణమవుతాయి. ఇంకా మరికొన్ని కారణాలు తెలుసుకుందామా..

- స్ట్రెప్టోమైసిన్, ఫ్రూసిమైడ్, జెంటామైసిన్ లాంటి మందులు,
- రేడియేషన్, అల్ట్రాసౌండ్ లాంటి పరీక్షలు, ప్రసవ సమయంలో హైపోక్సియా, హైపర్‌బిలిరూబినిమియా (తల్లిదండ్రుల రక్తం సరిపడని కారణంగా వచ్చే వ్యాధి), -అతితక్కువ బరువుతో (15 వందల గ్రాముల కన్నా తక్కువ) పుట్టడం,
- తల, మెడ, చెవి సరిగ్గా ఉండాల్సిన రీతిలో లేనప్పుడు,
- కుటుంబంలో ఎవరికె%నా చెవుడు ఉండటం ,
- డౌన్స్ సిండ్రోమ్, మార్‌ఫాన్స్ సిండ్రోమ్, గోల్డెన్ హార్స్ సిండ్రోమ్, పియరీ రాబిన్స్ సిండ్రోమ్ లాంటి జన్యుసంబంధ వ్యాధులు చెవుడుకు కారణమవుతాయి.
- ఆస్టియోజెనిసిస్ ఇంపర్‌ఫెక్టా, ఆస్టియోస్క్లీరోసిస్ లాంటి ఎముకల వ్యాధి వల్ల చెవిలోని ఎముకల గొలుసులో కంపనాలు ఏర్పడవు. దానివల్ల శబ్దం లోపలి చెవికి చేరదు.
- సెక్రిటరీ డైటిస్ మీడియా వల్ల మధ్యచెవిలో నీరు లేదా జిగురు లాంటి పదార్థం చేరుతుంది. శబ్ద ప్రకంపనాలు లోపలి చెవికి అందక సరిగ్గా వినపడదు.
- వెలుపలి చెవి లేదా మధ్యచెవిలో గానీ ఇన్‌ఫెక్షన్ వల్ల చీము చేరి రంధం ఏర్పడుతుంది. తద్వారా వినికిడి శక్తి దెబ్బతింటుంది.
- చెవికి దెబ్బలు తగిలినప్పుడు సాధారణంగా కర్ణభేరి పగిలిపోవడమో, ఎముకల గొలుసు అస్తవ్యస్తం కావడమో జరుగుతుంది. తల ఎముకలు చిట్లిపోవచ్చు. ఇలాంటప్పుడు వినికిడి పోతుంది.
- గింజలు, పూసలు, పుల్లల లాంటివి పిల్లలు తెలియక చెవిలో పెట్టుకుంటుంటారు. దీనివల్ల కూడా వినికిడి పోయే ప్రమాదం ఉంది.

పరిష్కారాలు:

వెలుపలి చెవి పూర్తిగా లేని పిల్లల్లో మధ్యచెవి, లోపలి చెవి సరిగ్గా పనిచేస్తుందో లేదో ముందు పరిశీలిస్తారు. అవి బాగానే ఉంటే ప్లాస్టిక్ సర్జన్, ఇఎన్‌టి సర్జన్ కలిసి బయటిచెవిని, చెవినాళాన్ని కృఎత్రిమ పదార్థాలతో గానీ, శరీరంలోని ఇతర పదార్థాలతో గానీ రూపొందించి శబ్దం మధ్యచెవికి అందేవిధంగా చేస్తారు. తద్వారా వినగలుగుతారు. చెవిలో పెట్టుకునే గింజలు, పూసలు, పిన్నులు, దూది, స్పాంజి, పెన్సిల్ ముక్కలు, లేదా కీటకాలు చేరడం వల్ల వినికిడి తగ్గిపోతు ముందుగా కర్ణభేరికి అపాయం కలుగకుండా వాటిని బయటకు తీస్తారు. ఇలాంటప్పుడు ఏమాత్రం అజాక్షిగత్తగా ఉన్నా వినికిడి శక్తి మొత్తం పోవచ్చు. చెవిలో ఇన్‌ఫెక్షన్లు చేరినప్పుడు సకాలంలో మందులు వేయడం, డ్రెస్సింగ్ చేయడం జరగాలి.

కొన్నిసార్లు చెవిలో అదనంగా కండరాలు పెరుగుతాయి. వీటిని మైక్రోసర్జరీ ద్వారా తొలగిస్తే వినకిడి శక్తి వస్తుంది. ఆటోస్క్లీరోసిస్ లాంటి వ్యాధి వల్ల చెవిలోని ఎముకలు బిగుసుకుపోయినప్పుడు, చెవిలో రంధం పడినప్పుడు కూడా మైక్రోసర్జరీ అవసరం అవుతుంది. మధ్యచెవిలో నీరు చేరితే (సెక్రికిటరీ ఓటైటిస్ మీడియా) ఆ ద్రవాన్ని కర్ణభేరి ఆపరేషన్ ద్వారా బయటకు తీసేస్తారు. ఆపరేషన్ తరువాత మళ్లీ నీరు చేరే అవకాశం ఉంటుంది కాబట్టి కొంతకాలం వరకు కర్ణభేరిలో ఒకరకమైన బటన్‌ను ఉంచుతారు.

దీనివల్ల మధ్యచెవిలో తయారయ్యే ద్రవం బయటకు వెళ్లిపోతుంది. దీన్ని మెరింగాటమీ, గ్రొమెట్ ఆపరేషన్ అంటారు. కొన్నిసార్లు ఈ సర్జరీ చేసినా చెవిలో ద్రవం తగ్గకపోవచ్చు. ఇలాంటప్పుడు ఆ కారణాన్ని పరీక్షించి తదనుగుణమైన చికిత్స అందించాలి.

మధ్యచెవిలో ద్రవం ఏర్పడటానికి యూస్టేషియన్ నాళానికి సంబంధించిన వ్యాధులు, ఎడినాయిడ్స్, ముక్కు వెనకాల ఉండే టాన్సిల్స్ లాంటి కండరాలు, సైనసైటిస్, టాన్సిల్స్,క్లఫ్ పాలెట్ మొదలైనవి ముఖ్యమైన కారణాలు. వీటన్నింటినీ సర్జరీ ద్వారా సరిచేయవచ్చు.

# చిన్నారుల్లో డిప్రెషన్

ఒకే ఇంట్లో ఉండే ఇద్దరు పిల్లల్లో ఒకరిని ఒకలా, మరొకరిని ఇంకోలా చూస్తే వారిలో ఆత్మ న్యూనతా భావం పెరుగుతుందని పరిశోధకులు అంటున్నారు. ముఖ్యంగా చిన్నతనంలో పిల్లల మధ్య వారి తెలివితేటల విషయంలో ఉన్న తేడా పట్ల తల్లిదండ్రులు ఎంత సమతూ కంతో వ్యవహరిస్తే అంత మంచిది. ఇలా వారి మధ్య ఉండే తేడాలను పదేపదే ప్రస్తావించి వారిపై మానసిక ఒత్తిడి తెస్తే మాత్రం ఆ భావన ఆ పిల్లల్లో పెరిగి తామెం దుకూ పనికిరామన్న ఆత్మ న్యూనతకు దారి తీస్తాయి. ఈ బీజాలను నాటేది వేరెవరో కాదు...స్వయానా తల్లిదండ్రులే. దాని వల్ల పిల్లలు పెద్దయ్యాక వారి మధ్య ప్రేమానురాగాలు పెంపొందడానికి బదులుగా ఈర్ష్య, అసూయలు వెల్లువెత్తుతాయి. ఇదే ఆత్మన్యూనతా భావంగా స్థిరపడుతుంది. ఈ ఆత్మన్యూనతా భావం అనేది ఒక వ్యక్తి జీవితంలో వారి చిన్నతనంలోనే తల్లిదండ్రులు ఇతర పెద్దల అజాగ్రత్తవల్ల, బాఎధ్యతా రహితమైన వ్యాఖ్యల వల్ల వారి మస్తిష్కంలో నాట బడ తాయి. దాని ప్రభావం మనిషి వ్యక్తిత్వాన్ని దెబ్బతీసిగాని వదలదు. పెద్దలు పిల్లలను తోటి పిల్లలతో పోల్చి మాట్లాడడం లాంటి పొరపాటు చేస్తుంటారు. ఆ మాటలకు ఆ లేత హృదయాలు ఎంతగా గాయ పడతాయో చెప్ప లేము.

ఇక ఆడపిల్లలైతే రూపలావణ్యాలతో అక్కతో, చెల్లితో పోల్చి వారు బాధపడేలా చేస్తారు. రంగులో ఆ పిల్లలను పోల్చి బాల్యం లోనే నల్ల పిల్ల అని ముద్ర వేస్తారు. పొట్టివారైతే పొట్టిపిల్ల అని అంటూ ఆ భావన వారిలో కలిగేలా చేస్తారు. ఇలాంటి మాటల వల్ల ఆ పిల్లల్లో ఆత్మన్యూనతాభావం క్రమంగా పెరిగి బాధను ఎవరికీ చెపలేక తమలో తామే కుంగిపోతుంటారు.

# కర్లింగ్ హెయిర్ సాఫ్ట్ గా...



కర్లి హెయిర్(రింగుల జుట్టు)ఎల్లప్పుడూ ట్రెండీగా ఫాషన్‌గా కనబడుతుంది. మీకు తక్కువ జుట్టు ఉన్నట్లైతే లేదా మీ జుట్టు లిప్ ఉంటే, వాటిని కర్ల్ చేయడానికి కొంత వాల్యూమ్‌ను జోడించాల్సిన అవసరం ఉంది. మీ రింగుల జుట్టుకు సరైన జాగ్రత ఇస్తే కానీ, ఈ రింగు జుట్టు ఆకర్షనీయంగా ఉంటుంది. కర్లింగ్ హెయిర్‌కు సాధారణంగా హీట్ ట్రీట్మెంట్, డ్రైయర్స్ రోలర్స్‌ను ఉపయోగించడం వల్ల జుట్టు రాలడం లేదా జుట్టు ఎండిపోవడానికి లేదా పొడిబారడానికి దారి తీస్తుంది. రింగు రింగుల జుట్టు సాధారణంగా ఉండే జుట్టుకంటే పెళుసుగా ఉండటమేగాకుండా, పొడి పొడిగా ఉంటుంది. అదే విధంగా సాధారణ జుట్టుకంటే రింగుల జుట్టు వాతావరణ పరిస్థితులకు వెంటనే ప్రభావితం అవుతుంది. కాబట్టి రింగుల జుట్టు ఉన్నవారు ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవాల్సి ఉంటుంది. కర్లింగ్ హెయిర్‌కు కెమికల్స్‌లో క్వాలీటీ హెయిర్ ప్రొడక్ట్స్ ఉపయోగించడం వల్ల మీ జుట్టుకు హాని కలిగించే ప్రభావం ఎక్కువ. కఠినమైన రసాయనాలు వేడి చుండ్రుకు, జుట్టు చికాకు ఇతర చర్మ సమస్యలకు కారణమవుతుంది. అందుకోసం ఇక్కడ మీ కర్లింగ్ హెయిర్ మృదువెన మెరిసి ఉంచేందుకు మీ కోసం కొన్ని సులభంగా చిట్కాలు అందిస్తున్నాం. పరిశీలించండి...

**షాంపుతో షవర్ బాత్:**

షాంపుతో వారానికోసారైనా తప్పకుండా తల స్నానం చేయాలి. దానివల్ల జిడ్డులేకుండా ఉంటుంది. మాయిశ్చరైజింగ్ షాంపు అయితే జుట్టుని పొడిగా ఉంచడానికి తోడ్పడుతుంది. వారంలో వీలయినన్ని సార్లు షాంపుతో తలస్నానం చేసినా జుట్టు జిడ్డులేకుండా ఆరోగ్యంగా కనిపిస్తుంది. షాంపూ వాడని రోజుల్లో జుట్టుని వేడినీటితో కడగాలి. దీనివల్ల పోషణ ఇచ్చే సహజనూనె పదార్థాలు కోల్పోకుండా జుట్టు ఆరోగ్యంగా కనిపిస్తుంది.

**కేశాలు తేమగా ఉన్నప్పుడు హెయిర్ స్టైల్:**

తలస్నానం తర్వాత, తలలోని నీటిని మొత్తాన్ని పిండేయాలి. జుట్టు తడిగా ఉన్నప్పుడే మీకు కావల్సిన హెయిర్ స్టైల్‌ను (మీకు నచ్చిన విధంగా దువ్వుకొని)తర్వాత జుట్టు ఆరనివ్వాలి. ఇది దీర్ఘకాలం అందంగా కర్లింగ్ హెయిర్ మృదువుగా ఉండటానికి జుట్టుకు సహాయం చేస్తుంది.

**క్వాలిటీ ప్రొడక్ట్స్ ఉపయోగించడం:**

నాణ్యతలేని ఉత్పత్తులు, కఠిన రసాయనాలతో తయారు చేసిన ఉత్పత్తులు కర్లింగ్ హెయిర్, తలమాడు మీద ఎక్కువ ప్రభావం చూపెడుతుంది. బలమైన రసాయనాలు దీర్ఘకాలం పాటు ఉపయోగించడం వల్ల అది మీ జుట్టుకు చాలా ప్రమాధకరంగా మారుతుంది. మరి మీ రింగుల జుట్టును మృదువుగా మరియు మెరిసేలా ఉంచుకోవాలంటే, మీ కేశాలకు నప్పే, మంచి క్వాలిటి ఉన్న హెయిర్ ప్రొడక్ట్స్‌ను మాత్రమే ఉపయోగించాలి.

**ఆపిల్ సైడర్ వెనిగర్:**

ఆపిల్ సైడర్ వెనిగర్ తలలో చర్మంపైపొర మూసివేయుండా ఉంచడానికి కర్లింగ్ హెయిర్ ను మృఎదువుగా ఉంచడానికి సహాయపడుతుంది . గోరువెచ్చని నీటిలో ఒక చెంచా ఆపిల్ సైడర్ వెనిగర్ ను వేసి, తలస్నానం చేసిన తర్వాత చివరగా ఈ నీటిని తలమీద పోసుకోవాలి. ఇది మీ కేశాలను తడుపుతూ మీ కేశాలకు కండీషనర్ గా పనిచేస్తాయి.

బేకింగ్ సోడా:

బేకింగ్ సోడాలో ఆల్కలీన్ ఉంటుంది. ఇది మీ చర్మం పైపొరను పెంచడానికి మీ కర్లింగ్ హెయిర్ మృఎదువుగా సాఫ్ట్‌గా చేయడానికి సహాయపడుతుంది . కాబట్టి ఒక టేబుల్ స్పూన్ బేకింగ్ సోడాను, మూడు చెంచా కర్లీ ఫ్రెండ్లీ కండీషనర్‌లో వేసి తలకు అప్లై చేయాలి. గోరు వెచ్చని నీటితో తలమీద పోసుకోవాలి.

ఎయిర్ డ్రై కర్ల్స్: మీ కేశాలను సహజంగా తడి ఆరబెట్టుకోవాలి. ఒక వేళ మీరు ఆతురుతలో ఉంటే, డ్రైయర్‌ను తక్కువ హీట్‌లో పెట్టి తడి ఆరుపుకోవచ్చు. వాతావరణంలో అధిక ఉష్ణోగ్రత వల్ల మీ కేశాలను పెళుసుగా లేదా కర్లింగ్ హెయిర్ రఫ్‌గా మారడం చేస్తుంది.

కాబట్టి మీ హెయిర్‌కు అతి తక్కువ వేడి వర్తింపజేస్తే మీ కర్లి హెయిర్ మరింత తేమ కలిగి ఉంటుంది.

# గ్రామీణ మహిళల జీవితాలలో "గీతం" వెలుగులు

## ఫుడ్ ప్రొసెసింగ్ పై శిక్షణా కార్యక్రమాలు



సాగర్‌నగర్ : అన్ని రంగాలలోను తమ సమర్ధతను నిరూపించుకుంటున్న మహిళలకు ఉపాధి మార్గాలపై తగిన శిక్షణ ఇచ్చి మార్గదర్శకం చేస్తే మరింత ప్రగతిని సాధిస్తారన్న గీతం వ్యవస్థాపకులు స్వర్గీయ డాక్టర్ ఎమ్.వి.వి.ఎస్.మూర్తి ఆశయాలను నిజం చేస్తూ గీతం డీమ్డ విశ్వవిద్యాలయం గ్రామీణ మహిళలకు ఉచిత శిక్షణా కార్యక్రమాల ద్వారా వెలుగు దారి చూపుతోంది. ముఖ్యంగా ఉత్తరాంధ్ర జిల్లాలలో లభించే వివిధ ఆహర ఉత్పత్తులను సంప్రదాయ, శాస్త్రీయ విధానాలను అనుసరిస్తూ ఎగుమతి చేయుతగ్గ రీతిలో ప్రోసెసింగ్ చేయడంపై విజయనగరం జిల్లా 'అలమండ' సమీపంలో గీతం శిక్షణ కేంద్రాన్ని నెలకొల్పింది. దీనికి భారత ప్రభుత్వ శాస్త్ర సాంకేతిక విభాగం (డిఎస్‌టి) సైన్స్ ఫర్ ఈక్విటీ అండ్ ఎంపవర్‌మెంట్ అండ్ డవలప్‌మెంట్ పేరిట శాస్త్ర, సాంకేతిక సహకారం అందిస్తోంది. త్వరలో ఈ శిక్షణ కార్యక్రమాలను ఇతర ప్రాంతాలకు విస్తరించే యోచనలో గీతం విశ్వవిద్యాలయం ఉంది.

**గీతం బయోటెక్నాలజీ విభాగం ఆధ్వర్యంలో :**

గతంలో జిల్లాలోని వ్యవసాయ దారులకు జీవక్రిమసంహరకాలను రూపొందిచి నాబార్డ్ సహాయంతో వివిధ మండలాలలో ఉచితంగా పంపిణీ చేసిన గీతం బయోటెక్నాలజీ విభాగం ఈసారి గ్రామీణ మహిళల ఉపాధి పెంపుదలకు నూతన ప్రాజెక్టును చేపట్టింది. ఉత్తరాంధ్ర జిల్లాలలో విస్రృతంగా లభించే "మామిడి పండ్ల" తో అంతర్జాతీయ మార్కెట్‌కు "మ్యాంగో జెల్లీ"ని తయారు చేయడంపై సౌరశక్తి సాధనాలతో శిక్షణ ఇస్తున్నట్లు ప్రాజెక్టు పర్యవేక్షకుడు గీతం బయోటెక్నాలజీ విభాగం పరిశోధకులు డాక్టర్ ఐ.శరత్‌బాబు తెలిపారు. దుమ్ము, ధూలి సోకకుండా మామిడి తాండ్రను తయారు చేయడంపై గీతం అలమండ శిక్షణా క్రేంద్రం మహిళలకు సహాయపడుతోందని ఆయన వెల్లడించారు. గీతం ప్రయోగశాలలో టిస్యూ కల్చర్ ద్వారా అభివృద్ధి చేసిన ఎక్కువ దిగుబడిని ఇచ్చే అరటి రకాలను స్థానిక మహిళా రెతులకు ఉచితంగా అందిస్తున్నామని ఆయన తెలిపారు. దీనిపై మహిళలతో పాటు స్థానిక యువత ఆసక్తి చూపతున్నారని ఆయన పేర్కొన్నారు.

**మాంసం ప్రోసెసింగ్ పైనా శిక్షణ:**

ఆహర ఉత్పత్తులను ప్రొసెసింగ్ చేయడంలో పరిశుభ్రత, నాణ్యతలకు ప్రాధాన్యత ఎక్కువగా ఉంటుందని డాక్టర్ శరత్‌బాబు పేర్కొన్నారు. స్థానిక మహిళలకు చేపలు, రొయ్యలు, మాంస ఉత్పత్తులను సౌరశక్తి యంత్రాలు, ఇతర సాంకేతిక పరిజ్ఞానంతో ప్రోసెసింగ్ చేయడం వాటిని ఎలా మార్కెట్ చేయాలనే దానిపై కూడా గీతం కేంద్రం శిక్షణ ఇస్తోందన్నారు. సరిఅయిన ప్రొసెసింగ్ విధానాల ద్వారా అహర ఉత్పత్తుల మార్కెట్ విలువను పెంచడంపై అవగాహన కల్పిస్తున్నామని ఆయన వివరించారు.

**60 స్వయం సహాయక బృందాలకు శిక్షణ:**

అలమండ లోని గీతం శిక్షణ కేంద్రం ద్వారా స్థానికంగా 60 స్వయం సహాయక బృందాలలోని మహిళలకు నిరంతరం శిక్షణ అందిస్తున్నట్లు డాక్టర్ శరత్‌బాబు వెల్లడించారు. ఈ కేంద్రంకు హైదరాబాద్‌కు చెందిన "సీడ్" స్వచ్ఛంధ సంస్థ, విజయనగరంలోని నిర్మల్ ఛారిటబుల్ ట్రస్ట్ కూడా సహకారాన్ని అందిస్తున్నాయన్నారు. గ్రామీణ మహిళల ఉపాధి మార్గాలను పెంచి వారిని ఆర్ధికంగా సాధికారికతవైపు నడిపించడం లక్ష్యాంగా కృషి చేస్తున్నామని డాక్టర్ శరత్‌బాబు వివరించారు.












# కరోన వైరస్ పట్ల జాగ్రత్తలు తీసుకోండి...

## జిల్లా ఎస్పీ బొడ్డేపల్లి కృష్ణారావు



విశాఖపట్నం : నిర్లక్ష్యం చేయకండి అర్హులైన అందరూ ఎంత త్వరగా వీలైతేనంత త్వరగా కోవిడ్ వ్యాక్సిన్ తీసుకోవాలని జిల్లా ఎస్పీ బొడ్డేపల్లి కృష్ణారావు సూచించారు. అదే సమయంలో, మాస్కులు దరించడం, తరచూ చేతులు శుభ్రం చేసుకోవడం, భౌతిక దూరం పాటించడం మొదలైన నిబంధనలను పాటించడంలో కరోనా వైరస్ కట్టడికి వీలవుతుందని, జిల్లా ప్రజలు సహకరించాలని కోరారు.

కరోన వైరస్ సెకెండ్ వేవ్ నేపథ్యంలో ఏమాత్రం నిర్లక్ష్యం చేయొద్దని సూచించారు. జిల్లాలో ఇప్పటికీ కరోనా కేసులు నమోదవుతున్నా కొందరు ఇదేమి పట్టనట్లు అజాగ్రత్తగా వ్యవహరిస్తున్నారు. తమ భద్రత, ఇతరుల రక్షణను విస్మరించి మాస్కులు లేకుండా సంచరిస్తున్నారు. కరీనా వైరస్ నియంత్రణలో ప్రజలు తమ వంతు బాధ్యతను గుర్తించి, ఇతరుల ఆరోగ్యాన్ని కూడా దృష్టిలో ఉంచుకుని తప్పనిసరిగా మాస్కులు ధరించాలని జిల్లా ఎస్పీ బొడ్డేపల్లి కృష్ణారావు ఐపీఎస్ కోరారు.

కొందరు ప్రజలు నోరు, ముక్కు కప్పి ఉంచేలా మాస్కు కట్టుకోకుండా నామమాత్రంగా వేసుకుంటున్నారని, దీనివల్ల వైరస్ సోకే ప్రమాదముందనే విషయాన్ని గుర్తుంచు కోవాలన్నారు. మీ ఆరోగ్యం మీ చేతుల్లోనే ఉందని తప్పనిసరిగా ప్రతీ ఒక్కరూ మాస్కులు ధరించాలని సూచించారు. దీంతో పాటు బౌతిక దూరం పాటించాలన్నారు. నిత్యావసరాలు, కూరగాయలు, మందులు, తదితర దుకాణాలకు వెళ్లిన సందర్భాలలో బౌతిక దూరం పాటించాలని సూచించారు. షాపింగ్ మాల్స్, దుకాణాల యజమానులు కూడా దుకాణాల వద్ద ప్రజలు బౌతిక దూరం పాటించేలా చర్యలు తీసుకోవాలన్నారు.

కరోనా వైరస్ నియంత్రణలో నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై, నిబంధనలు ఉల్లంఘిచే వారిపై పోలీస్ శాఖ కేసులు నమోదు చేస్తామని అన్నారు. విషీల్డ్ , కొవ్యాగ్జిన్ వ్యాక్సిన్ లు భారత దేశం ప్రపంచ దేశాలకు పంపిణీ చేస్తుందని, ప్రజలందరు ఈ వ్యాక్సిన్ పట్ల ఎటువంటి అపోహలు పెట్టుకోవద్దన్నారు. ప్రతీ ఒక్కరూ ఈ వ్యాక్సిన్ వేసుకోవాలని, ఆనారోగ్య సమస్యలు ఉన్న వారు డాక్టర్ సలహా మేరకు తీసుకోవాలన్నారు. కరోనా వైరస్ గురించి ప్రభుత్వం విడుదల చేసే (ఆరోగ్య శాఖ) నియామ నిబంధనలు పాటించాలన్నారు. ఇప్పటికే కొంత మంది ప్రజలు మరియు జిల్లా పోలీసులు మొదటి డోసు తీసుకున్నారని రెండోవ డోసు వైద్యుల సలహా మేరకు 4 నుండి 8 వారాలు మధ్యలో తీసుకోవాలన్నారు.



*మాస్క్ అవేర్నెస్ ప్రోగ్రాం లో సబ్బవరం పోలీస్ స్టేషన్ లో జిల్లా ఎస్పీ బొడ్డేపల్లి కృష్ణారావు , డీఎస్పీ అనకాపల్లి శ్రావణి, సీఐ సబ్బవరం చంద్రశేఖర్ పాల్గొన్నారు.*

# కేజీహెచ్ లో కోవిడ్ వారియర్స్ ఆకలి కేకలు

*- ప్రభుత్వ ఆసుపత్రుల్లో 4 నెలలుగా జీతాల్లేవ్ - దయనీయ పరిస్థితుల్లో.. పారిశుధ్య కార్మికులు*




విశాఖపట్నం : కేజీహెచ్ సూపర్డెంట్ కార్యాలయం ముంగిట.. ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్టు పారిశుధ్య కార్మికులు ధర్నా నిర్వహించారు. నాలుగు నెలలుగా జీతాలు లేకపోవడంతో కుటుంబాలతో పస్తులు ఉంటున్నామని పారిశుద్ధ్య కార్మికులు వాపోయారు. ఆస్పత్రికి రావడానికి..ఆటోకు కూడా డబ్బుల్లేని దయనీయ పరిస్థితుల్లో బతుకు తున్నామని వాపోయారు.కరోనా మహమ్మారి విజృంభిస్తున్న ప్రమాదకర పరిస్థితుల్లో. .ప్రాణాలకు తెగించి పని చేస్తున్నా.జీతాలు ఇవ్వకపోవడం దారుణమని ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి జెడి నాయుడు ఆవేదన వ్యక్తం చేశారు.

నాలుగు నెలలుగా జీతాలు ఇవ్వకపోతే కార్మికులు ఏం తిని బతుకుతారని ప్రశ్నించారు.ఇంటి అద్దెలు, కరెంట్ బిల్లులు కట్టుకోలేక, కుటుంబ పోషణ భారమై దిక్కుతోచని స్థితిలో దీన స్థితిలో బతుకుతున్నారని విచారం వ్యక్తం చేశారు. జీతాలు ఇచ్చే వరకు పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.జీతాలు ఇవ్వకపోతే పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వ ఘోష ఆసుపత్రి, కేజిహెచ్, విమ్స్, ఆర్ సి డి ఆస్పత్రి, ప్రభుత్వ మానసిక ఆసుపత్రి, ఆంధ్ర వైద్య కళాశాల, ప్రభుత్వ కంటి ఆస్పత్రుల్లో పనిచేస్తున్న 600 మంది కాంట్రాక్ట్ పారిశుద్ధ కార్మికులు ధర్నాలో పాల్గొన్నారు.

# ఏపీలో కొత్తగా 947 కరోనా కేసులు...

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో గత 24 గంటల్లో 42,696 కరోనా పరీక్షలు నిర్వహించగా, 947 మందికి పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,97,810 మంది కరోనా వైరస్ బారినపడ్డారు. ఈ మేరకు వైద్యారోగ్య శాఖ హెల్త్ బులెటిన్ విడుదల చేసింది.

గడచిన 24 గంటల్లో కరోనా నుంచి కోలుకుని 377 మంది క్షేమంగా డిశ్చార్జ్ అవ్వగా, ఇప్పటివరకు 8,85,892 మంది డిశ్చార్జ్ అయ్యారు. గత 24 గంటల్లో కరోనా వల్ల ఎటువంటి మరణం సంభవించలేదు. ఇప్పటివరకు కరోనా సోకి 7,203 మంది మరణించారు. ఏపీలో ప్రస్తుతం 4,715 యాక్టివ్ కేసులు ఉన్నాయి. నేటివరకు రాష్ట్రంలో 1,49,58,897 కరోనా నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు.

# క్రీడలతో ప్రాధాన్యత ...

*- క్రీడలను ప్రోత్సహించేందుకు కృషి చేస్తాం ...*

*- నగర మేయర్ గొల గాని హరి వెంకట కుమారి....*



విశాఖపట్నం : క్రీడలతో ప్రతి వ్యక్తి కి ప్రాధాన్యత లభిస్తుందని నగర మేయర్ గొల గాని హరి వెంకట కుమారి పెర్కొన్నారు. ఈమేరకు ఉత్తర నియోజక వర్గం పరిధి జీవీఎంసీ 50 వ వార్డు పరిధి మాధవధార ప్రాంతం వద్ద నున్న మాధవస్వామి కళ్యాణమండపం లో శ్రీ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి ఒపెన్ చెస్ టోర్నమెంట్ ను శనివారం ఉదయం ఆమే ప్రారంబిం చారు.చెస్ క్రీడల వల్ల విద్యార్థుల్లో సృజనాత్మకత పెంపొంది చడానికి దోహద పడుతుందని అన్నారు. విద్యలో కూడా దృష్టి సారిస్తారన్నారు. ఇటువంటి క్రీడలకు ప్రోత్సహించేందుకు జీవీఎంసీ నుండి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో 50 , 51 వ వార్డు కార్పోరేటర్ లు వావిల పల్లి ప్రసాద్ , రెయ్యి వెంకటరమణ తదితరులు పాల్గున్నారు .



VIJAYABHANU - Visakhapatnam

Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com